నిష్పక్షపాత వార్తల నిజరూపం


# నేటిధాత్రి®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY








శనివారం 11-05-2024 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 36 రూ॥ 6.00









# వెంకట్రామ్ రెడ్డి విజయం ఖాయం

## మెదక్ లో కారు జోరు






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


- వెంకట్రామ్ రెడ్డి వైపే మొగ్గు.
- చేతులెత్తేసిన కాంగ్రెస్, బీజేపీ.
- మెదక్ ఉమ్మడి జిల్లాతో సుదీర్ఘ అనుబంధం.
- ఉన్నతాధికారిగా ప్రజలతో మంచి సంబంధాలు.
- మంచి అధికారిగా గుర్తింపు.
- ప్రజలతో మమేకమయ్యే మనస్తత్వం.
- ఎప్పుడూ ప్రజల్లో వుండే వ్యక్తిత్వం.
- పేదలకు మేలు చేయాలనే సంకల్పం.
- అంకిత భావంతో చేసిన కృషికి మెదక్ సస్యశ్యామలం
- మెతుకు సీమకు నీటి సిరులు తేవడంలో అహర్నిశలు శ్రమ.
- కాంగ్రెస్‌కు మెదక్ పార్లమెంటు పరిధిలో బలం లేదు.
- బీజేపీకి అంత సీన్ లేదు?
- బలమైన క్యాడర్ బిఆర్ఎస్ సొంతం.
- ముఖ్యమంత్రి "కేసిఆర్" సొంత జిల్లా...
- "బీఆర్ఎస్"కు ఎదురులేని "ఖిల్లా".

హైదరాబాద్,నేటిధాత్రి:

ఎన్నికల ప్రచారం ముగిసే సమయం వచ్చింది. పోలింగ్ దగ్గరపడింది. ప్రజల నాడి అందుతోంది. మెదక్ పార్లమెంటుకు పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి విజయం ఖాయంగా కనిపిస్తోంది. మెదక్ పార్లమెంటు పరిధిలో ఎవరిని కదిలించినా వెంకట్రామ్‌రెడ్డినే గెలిపిస్తామంటున్నారు. ఎందుకంటే ఆయన ఉన్నతాధికారిగా ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎంతో సుపరిచితుడు. డ్వామాలో పనిచేశారు. ఆర్డీవోగా పనిచేశారు. కలెక్టర్‌గా కూడా ఆయన సిద్దిపేటలో పనిచేశారు. ఉద్యోగ జీవితం తొలి నాళ్లలో ఉమ్మడి రాష్ట్రంలో తక్కువ సమయం ఆంధ్రాలో పనిచేశారు. కాని ఉద్యోగ జీవితమంతా ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ఎక్కువగా పనిచేయడం వల్ల ఆ జిల్లాతో వెంకట్రామ్‌రెడ్డికి ఎంతో అనుబందంవుంది. మెదక్ జిల్లా పరిస్థితులు ఆయనకు పూర్తిగా తెలుసు. మెదక్ జిల్లాలలో ఊరూరు తెలుసు. ఏఏ ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి అవసరాలు వుంటాయో కూడా..అలా ప్రజా సమస్యల మీద పూర్తి స్దాయి పట్టున్న వెంకట్రామ్‌రెడ్డిని దాదాపు జిల్లా ప్రజలందరూ గుర్తుపడతారు. ఆర్డీవోగా, కలెక్టర్‌గా ఆయన ప్రజలతో చాలా దగ్గరగా పని చేశారు. ముఖ్యంగా తెలంగాణ వచ్చిన తర్వాత గత ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథతోపాటు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ఆయన ప్రజలతో మమేకమై పనిచేశారు. మెదక్ జిల్లా అంటేనే కరువు జిల్లా. ఆ కరువు జిల్లాలలో ఎక్కడెక్కడ విపరతీమైన కరువు పరిస్థితులు తలెత్తుతుంటాయో కూడా ఆయనకు బాగా తెలుసు. దాంతో ఆయన మిషన్ కాకతీయ పనులు చేపట్టిన విధానం అందరి చేత మన్ననలు పొందేలా చేసింది. ముందు విపరీతమైన వర్షాబావ పరిస్థితులు, కరువు తాండవమాడే ప్రాంతాలను, గ్రామాలను ఎంపిక చేసి, వాటికి తొలి ప్రాదాన్యమిస్తూ ముందుకు సాగారు. దాంతో ఆయనకు ప్రభుత్వం నుంచి మంచి గుర్తింపు లభించింది. అలా మిషన్ భగీరథ పనులను సకాలంలో పూర్తి కావడంలో వెంకట్రామ్‌రెడ్డి పాత్ర ఎంతో గొప్పది. ఇక సాగు నీటి ప్రాజెక్టుల నిర్మానం ఆయన ఉద్యోగ జీవితంలో గొప్ప మైలు రాయి. అయితే ప్రాజెక్టుల నిర్మాణం అన్నది కత్తి మీద సాము లాంటిది. అదికారులు కూడా అనేక ఇబ్బందులు పడాల్సివస్తుంది. అయినా వాటిని సకాలంలో పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చడం అన్నది ఎంతో అంత సమాన్యమైన విషయం కాదు. ఇక పల్లె ప్రగతి వంటి కార్యక్రమాలను ఆయన అమలు చేసిన వి ధానం మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌కు మరింత దగ్గర చేసింది. అధికారిగా వెంకట్రామ్‌రెడ్డి సాదించిన విజయాలు కేసిఆర్ చేత అనేక ప్రశంసలు అందుకునేలా చేసింది. వెంకట్రామ్‌రెడ్డి లాంటి వారు ఉద్యోగిగానే ప్రజల గురించి అంతగా ఆలోచిస్తే, ప్రజా ప్రతినిధిగా వుంటే జనానికి మరింత మేలు చేస్తారని రాజకీయాల్లోకి తీసుకున్నారు. ఎమ్మెల్సీని చేశారు. ఇప్పుడు మెదక్ పార్లమెంటును పోటీ చేయిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వెంకట్రామ్‌రెడ్డికి వున్న పేరు, బిఆర్ఎస్ పార్టీపై ప్రజల్లోవున్న క్రేజు రెండూ కలిస్తే కారుకు తిరుగులేదని చెప్పడంలో సందేహం లేదు.

### మెదక్ జిల్లాలలో బిఆర్ఎస్ బలమైన పార్టీ.

ముఖ్యంగా కేసిఆర్ స్వంత జిల్లా. ఉమ్మడి జిల్లాలోపాటు, కొత్తగా ఏర్పాటైన జిల్లాలు కూడా బిఆర్ఎస్ కంచుకోటలు. అసలు మెదక్ జిల్లా రాజకీయాలే తెలంగాణ ఉద్యమానికి పుట్టిల్లు లాంటివి. ఒకప్పుడు కేసిఆర్ గురువైన మదన్‌మోహన్ సిద్దిపేట నుంచి తెలంగాణ ఉద్యమ శంఖారావం పూరించాడు. తర్వాత కేసిఆర్ ఆ ఉ ద్యమానికి ఊపిరి పోశాడు. తెలంగాణ పోరుకు ఆయువు


మిగతా వార్త 10లో


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

శనివారం 11-05-2024 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 36 రూ॥ 6.00







## బీజేపీ ఎజెండాలో పేదలు లేరు..
# పెద్ద పెద్ద గద్దలున్నారు



### రోడ్ షో కార్నర్ మీటింగ్‌లో మోదీపై మండిపడ్డ కేసీఆర్



**రాజన్న సిరిసిల్ల, నేటిధాత్రి :**
బీజేపీ ఎజెండాలో పేదలు లేరు కానీ పెద్ద పెద్ద గద్దలు ఉన్నారని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు చేసిందేమీ లేదని కేసీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.
రాజన్న సిరిసిల్ల జిల్లా.. దేవుని పేరు కూడా ఉండాలని వేములవాడ రాజన్న పేరును సిరిసిల్ల జిల్లాకు పెట్టుకున్నాం. లోక్‌సభ ఎన్నికల్లో మూడు పార్టీలు రంగంలో ఉన్నాయి. ఏ పార్టీలు ఏం చేశాయో మీకు అందరికీ బాగా తెలుసు. నిన్న ఈ వేములవాడకు ప్రధాని మోదీ వచ్చారు. ఆయన పక్కనే బండి సంజయ్ ఉన్నాడు. దేశం కోసం ధర్మం కోసం అని మాట్లాడే ప్రధాని మోదీ, హిందూ హిందూ అని మాట్లాడే బండి సంజయ్ వేములవాడకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. వేములవాడ దేవస్థానాన్ని బాగు చేస్తామని చెప్పారా..? అది కూడా లేదు. ఇరుకుగా ప్లేస్ ఉందని చెప్పి నేను అక్కడొచ్చి 35 ఎకరాలు ఇప్పించి అభివృద్ధి చేసే ప్రయత్నం చేశాను. బండి సంజయ్ రూపాయి అడగలేదు.. మోదీ ఇవ్వలేదు అని కేసీఆర్ మండిపడ్డారు.

5లో

## పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో
# పాలమూరు నిర్లక్ష్యం



- కేసీఆర్ ధనదాహానికి పాలమూరు-రంగారెడ్డి బలి
- పదేళ్లు అధికారంలో ఉన్నా పనులు చేపట్టని ప్రభుత్వం
- మోడీ వస్తే రాజ్యాంగం రద్దు..రిజర్వేషన్లు ఔట్
- పాలమూరు ప్రచారంలో రేవంత్ రెడ్డి విమర్శలు

**మహబూబ్‌నగర్, నేటిధాత్రి :**
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు నిర్లక్ష్యానికి గురైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు కేసీఆర్ ధన దాహానికి బలైందన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 4వేల కోట్లతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు సిద్ధమైందన్నారు.

5లో

## కట్టు కథలతో అల్లిన స్టోరీ
# ఢిల్లీ ఎక్సైజ్ కేస్
### ఇంటర్వ్యూలో వెల్లడించిన కేసీఆర్



**హైదరాబాద్, నేటిధాత్రి :**
కేవలం ఊహాజనిత కట్టుకథలతో అల్లిన ఒక స్టోరీ ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఏఎన్ఐ ఇంటర్వ్యూలో కేటీఆర్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ అనేది ఢిల్లీ ప్రభుత్వ అంతర్గత వ్యవహారం. ఈ దేశంలో అనేక పాలసీలు మార్చారు. అదానీ కోసం బొగ్గు పాలసీ, విమానయాన పాలసీ మార్చిన విషయం వాస్తవం కాదా..? వాళ్ళ మీద ఏం చర్యలు తీసుకున్నారు అని కేటీఆర్ ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా ఢిల్లీ పాలసీ కేసు విచారణ చేస్తున్నా ఒక రూపాయి అయినా ఎక్కడైనా రికవరీ చేశారా..? కేవలం ఊహాజనిత కట్టుకథలతో అల్లిన ఒక స్టోరీ ఈ ఎక్సైజ్ పాలసీ కేసు. న్యాయ వ్యవస్థపై పూర్తిస్థాయి నమ్మకం ఉంది. మోడీ ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. బలమైన ప్రాంతీయ పార్టీ నాయకులు ఉండకూడదన్న లక్ష్యంతో ఈ రకంగా బీజేపీ వ్యవహరిస్తుంది. బీజేపీలో చేరిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్



- కళ్యాణలక్ష్మి చెక్కు బౌన్స్..తులం బంగారం తుస్
- హుస్నాబాద్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు

**హుస్నాబాద్, నేటిధాత్రి :**
కాంగ్రెస్ నేతలు అన్నివర్గాల ప్రజలను మోసం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారని, 5 నెలలవుతున్నా దిక్కులేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం రివర్స్ గేర్‌లో నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ నిరంతరం ఉండేదని, ఇప్పుడు నిత్యం సరఫరా నిలిచిపోతున్నదన్నారు. రైతులు, నిరుద్యోగులను ఈ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు.
కల్యాణ లక్ష్మి చెక్కు బౌన్స్ అయింది.. తులం బంగారం తుస్సుమన్నదని చెప్పారు. పెండ్లి చేసుకున్న వాళ్లకు తులం బంగారం ఇస్తామన్న హామీ అమలు కాలేదన్నారు. పైగా కాంగ్రెస్ వచ్చాక బంగారం

5లో

## దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి లక్ష్యం

- రాజ్యాంగ రక్షణెళి కాంగ్రెస్ తమ ప్రథమ లక్ష్యం
- ప్రభుత్వరంగ సంస్థలను మిత్రులకు కట్టబెట్టిన మోడీ
- మోదీ తెలంగాణ కోసం ఏం చేశారో చూపించాలి
- నల్లగొండ ప్రచార సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు

**నల్గొండ, నేటిధాత్రి :**
దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి లక్ష్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికలు భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు, రాజ్యాంగాన్ని తీసివేసే బీజేపీకి మధ్య జరుగుతున్న

5లో



## మేమంతా క్రికెట్ జట్టు లాగా ఉన్నాం


- కలసి పనిచేస్తూ గెలుపు దిశగా వెళుతున్నాం
- పార్లమెంటరీ వ్యవస్థను ద్వంసం చేసిన మోడీ
- ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తోంది
- ప్రధానిగా రాహుల్ ప్రమాణం చేస్తారు
- మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ ధీమా

**హైదరాబాద్, నేటిధాత్రి :**
క్రికెట్ టీమ్ లాగా మేము పటిష్ఠంగా ఉన్నామని ఇండియా కూటమి గెలుస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి

5లో

## పదేళ్లుగా దోచుకున్న బీఆర్ఎస్

- ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోంది
- బీఆర్ఎస్ బాటలోనే నడుస్తున్న కాంగ్రెస్
- కృష్ణా, తుంగభద్రలు పారుతున్నా నీటి కరువే
- పాలమూరు బిడ్డలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం దారుణం
- టుకడేటుకడే గ్యాంగ్‌తో దేశానికి ప్రమాదం
- దేశహితం కోసం బీజేపీని గెలిపించాలి
- నారాయణపేట సభలో ప్రధాని మోడీ పిలుపు



**నారాయణపేట, నేటిధాత్రి :**
పదేళ్లుగా తెలంగాణను బీఆర్ఎస్ దోచుకుంటే.. ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటుందని ప్రధాని మోదీ చెప్పారు. గడిచిన పదేళ్లలో తెలంగాణకు ఇచ్చిన లక్షల కోట్లు బీఆర్ఎస్ జేబులు నింపుకుందని ప్రధాని మోదీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేటలో నిర్వహించిన బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు. 'నా పాలమూరు సోదర,

5లో



### నేడు తెలంగాణ భవన్‌లో
## కేసీఆర్ ప్రెస్ కాన్ఫరెన్స్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శనివారం తెలంగాణ భవన్‌లో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ మధ్యాహ్నం ఒంటి గంటకు జరగనుంది. లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి కేసీఆర్ మాట్లాడే అవకాశం ఉంది.
కేసీఆర్ బస్సు యాత్ర శుక్రవారంతో ముగిసింది. ఏప్రిల్ 24వ తేదీన కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభం కాగా.. అన్ని లోక్‌సభ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అధినేత పర్యటించారు. రోడ్ షోలు, కార్నర్ మీటింగ్స్‌లో కేసీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రసంగించారు.

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఊరట

- జూన్ 1వరకు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు
- కేసును 24కు వాయిదా వేసిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
లిక్కర్ స్కాం కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కు సుప్రీమ్ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది జూన్ 1వరకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. దీంతో సార్వత్రిక ఎన్నికల వేళ కేజ్రీవాల్‌కు ఊరట లభించిందని చెప్పాలి.

5లో

## ఎన్నికల తరవాత కాంగ్రెస్ ప్రభుత్వం ఔట్



- మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్‌లే కూల్చేస్తారు
- అవినీతి వల్లే కవిత జైలుకు వెళ్లారు
- ప్రచారంలో ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు

**నిజామాబాద్, నేటిధాత్రి :**
పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కూలడం ఖాయమని నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ అన్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకటరెడ్డి తలచుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ రోజులు పట్టదని అర్వింద్ చెప్పారు. వారిద్దరే


5లో

## సీఎం రేవంత్ రెడ్డికి ఎన్నికల కమిషన్ నోటీసులు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
సీఎం రేవంత్ రెడ్డికి ఎన్నికల సంఘం షాకిచ్చింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను వ్యక్తిగతంగా దూషించినందుకు, అసభ్యపదజాలం వాడినందుకు రేవంత్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది. 48 గంటల్లో వివరణ ఇవ్వాలని రేవంత్ రెడ్డిని కోరింది.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
11-05-2024 శనివారం


## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు 8 మంది మావోయిస్టులు హతం



**రాయ్‌పూర్, నేటిధాత్రి:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో 8 మంది మావోయిస్టులు హతం అయ్యారు. ఘటనాస్థలిలో భారీగా ఆయుధాలు, ఇతర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని పిడియా గ్రామ సమీపంలోని అడవుల్లో మావోయిస్టులు ఉన్నట్లు పోలీసు బలగాలకు పక్కా సమాచారం అందింది. దీంతో అక్కడ పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. మావోయిస్టులు తారసపడడంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు హతం అయ్యారు. మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భద్రతా బలగాలకు ఎవరికీ గాయాలు కాలేదు. ఇక పిడియా గ్రామ పరిసరాల్లో కూంబింగ్ కొనసాగుతోంది.

# భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభం







**డేస్క్, నేటిధాత్రి:** శ్రీ భద్రకాళీ దేవస్థానంలో తేదీ 10-05- 2024 నుండి 20-05- 2024 వరకు పది రోజులపాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడే శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలకు నిన్న అంకురార్పణ జరుగగా ఈరోజు అనగా 10-05- 2024 శుక్రవారం మొదటి రోజు కార్యక్రమాలలో భాగంగా ధ్వజారోహణం జరిగింది. ధ్వజారోహణానికి ముందుగా చతుస్తానర్చన నిర్వహించిన అనంతరం భేరీ పూజ జరిపి భేరితాడనం దేవత ఆహ్వానం ఆలయ అర్చకులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారిని పర్వతరాజకుమారిగా అలంకరించి వృషభ వాహనం మీద సాయంకాలం అమ్మవారిని మృగ వాహనిగా అలంకరించి ఊరేగింపు జరిపారు. నాలుగు పాదాలు కలిగిన వృషభాన్ని ధర్మస్వరూపంగా శాస్త్రాలు అభివర్ణించాయి. అట్టి వృషభ వాహనంపై పర్వత రాజకుమారిగా సేవింపబడుచున్న అమ్మవారిని దర్శించడం వల్ల ధర్మ శ్రద్ధ కలుగుతుంది. వృషభ వాహనంపై మరియు మృగ వాహనంపై సేవింపబడుచున్న అమ్మవారిని దర్శించడం వల్ల సాధకుడికి చంచలత్వం పోయి స్థిరమైన బుద్ధి కలిగి సాధన సక్రమంగా కొనసాగుతుంది. మరియు కన్యలకు వివాహమై మంచి భర్త దొరుకుతాడు. ఈరోజు కార్యక్రమాలకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ వారు ఉభయ దాతలుగా వ్యవహరించారు ఈరోజు కార్యక్రమాలలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండా ప్రకాష్ గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పల్లె అశోక్ గారు వరంగల్ మహానగర అధ్యక్షులు శ్రీ భయ్య స్వామి గారు ప్రధాన కార్యదర్శి శ్రీ పులి రజనీకాంత్ గారు మత్స్యశాఖ అధ్యక్షులు సోమయ్య జడ్పిటిసి పిట్టల శ్రీలత వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు మొగిలి జనగామ అధ్యక్షులు నీలం గట్టయ్య హనుమకొండ అధ్యక్షులు బండి సారంగపాణి భూపాలపల్లి మహిళా అధ్యక్షురాలు శ్రీమతి పుష్పలత మాజీ కార్పొరేటర్ కేశబోయిన అరుణాశ్రవణ్ ప్రధాన కార్యదర్శి నీరటి సదానందం భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమౌళి శ్రీ సాదిని సుధాకర్ పులి మధుసూదన్ ప్రభాకర్ శ్రీమతి పొన్నబోయిన మాధవి శ్రీమతి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. రేపు అనగా తేదీ: 11-05-2024 శనివారం రోజున ఉదయం మకర వాహన సేవ సాయంకాలం చంద్రప్రభ వాహన సేవలు జరిపిన పిమ్మట అమ్మవారి ఎదుర్కోలు. ఈరోజు శుక్రవారం మరియు అక్షయ తృతీయ కూడా కావటంతో దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. ఈరోజు అమ్మవారికి మహారాజ పోషకులు శ్రీ కట్కూరి కమలాకర్ రెడ్డి దంపతులు 1,10,116/- రూపాయలు విరాళం అందజేశారు.

# ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం

▶▶ఓటరు చైతన్యం పాట సీ డీ ఆవిష్కరణ



**రామాయంపేట (మెదక్), నేటిధాత్రి:** ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధమని టీయూడబ్ల్యూజే (ఐజెయూ) జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి అన్నారు. రామాయంపేట మండలం రాయిలాపూర్ కు చెందిన రాయారావు విశ్వేశ్వరరావు రచించి స్వరకల్పన చేసిన ఓటరు చైతన్యం పాట సీడీ ని మెదక్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం రామాయంపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ దయాళ్ చారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిరక్షించాలంటే, మనం అనుకున్న నాయకున్ని ఎన్నుకోవాలంటే ప్రజాస్వామ్యం కల్పించిన ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలన్నారుభారత ఎన్నికల సంఘం ఇటీవల కాలంలో ఓటు హక్కు కోసం అనేక రకాలు చైతన్య, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని ఓటింగ్ శాతం పెంపొందించడానికి కృషి చేయదానికి ఈ పాట ఎంతో ఉపకరిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి కళాకారుల బృందాలు, రెడ్ క్రాస్ సొసైటీ, జర్నలిస్టు అసోషియేష ద్వారా ఓటు హక్కు కోసం సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఓటరు చైతన్యం పాట రచించి గానం చేసిన రాయరావు విశ్వేశ్వరరావు మాట్లాడుతూ పట్టణాలలో ఓటర్లలో చైతన్యం పెంచడం కోసం ఈ పాట రాయడం జరిగిందన్నారు. ఓటు వల్ల మంచి నాయకున్ని ఎన్నుకోవచ్చని చెప్పారు. ఓటు వేయకుంటే సమాజంలో భాగస్వామ్యం లేనట్టే అని పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... యువకులు రెట్టింపు ఉత్సాహంతో పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ పెంచాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమైందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొని సరైన నాయకున్ని ఎన్నుకోవాలని కోరారు. చైతన్యం కోసం ఇలాంటి పాటలు మరిన్ని రావాల్సిన అవసరం ఉందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి టి.సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ.. మాటకంటే పాట ప్రజలను చైతన్యం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకులు రాయారావు సత్యదీప్ శర్మ, గాయని శర్వాణి, రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, కైలాస్, వి. దామోదర్ రావు, జి.డి. తిరుపతి, శ్రీకాంత్ శర్మ, సీనియర్ జర్నలిస్టులు శ్రీధర్, సత్యనారాయణ, శేఖర్, సత్యం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం శక్తితో ఎదగాలి



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:** జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుండేడ్ చెన్నా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాలానగర్ మండల కేంద్రంలో గుండెడ్ నర్సిములు దివ్య ఆర్ట్ ఫ్లెక్సీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత స్వయం శక్తితో పైకి ఎదగాలని ఆయన తెలిపారు.



# లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి నీ గెలిపించాలని ప్రజలకు సీపీఎం విజ్ఞప్తి



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** లోక్ సభ ఎన్నికల్లో చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రంజిత్ రెడ్డి నీ గెలిపించాలని శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజలకు సీపీఎం విజ్ఞప్తి చేస్తుంది.. ఈ సందర్భంగా సీపీఎం శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి శోభన్, జోన్ కమిటి సభ్యులు %ఎ% మాణిక్యం, కృష్ణారెడ్డి,వరుణ్ మాట్లాడారు.. కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ య్నెక్క నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా విపక్ష పార్టీలతో ఇండియా కూటమి ఏర్పడింది. దేశ వ్యాప్తంగా బీజేపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం వీరోచితంగా పోరాడారు వందలాది మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు . అధిక ధరల తో ప్రజలంతా అసంతృప్తి తో ఉన్నారు.. నోట్ల రద్దు సమయంలో, కరోనా సమయంలో దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు..మరో పక్క దేశ సంపద, వనరులు మొత్తం అంబాని అదాని లాంటి కార్పొరేటు శక్తులకు దార పోశారని అన్నారు.. రైతులకు రుణ మాఫీ చెయ్యకుండా కార్పొరేట్ వాళ్ళ అప్పులు మాఫీ చేశారని అన్నారు.. ప్రజల ఆగ్రహాన్ని పక్క దారి పట్టించేందుకు మతాల మధ్య చిచ్చు రేపుతున్నారు కానీ దేశ ప్రజలు బీజేపీ కుట్రలను అర్థం చేసుకుని ఈ ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతారని సీపీఎం నాయకులు అన్నారు .. ఈ ఎన్నికల్లో కేంద్రం లో బీజేపీ అధికారం కోల్పోయి ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని అన్నారు..

# బెల్ట్ షాప్ పై పట్టణ పోలీసుల దాడి మద్యం స్వాధీనం



**భద్రాచలం, నేటిధాత్రి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని శిల్పి నగర్ ప్రాంతంలో ఎన్నికల నియమావళి కి విరుద్ధంగా అక్రమ మద్యం విక్రయం చేస్తున్న బెల్టు షాపులపై కస్మాత్తుగా దాడులు చేసిన భద్రాచలం పట్టణ ఎస్సై విజయలక్ష్మి అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు అక్రమ మద్య%శీ% వ్యాపారం చేస్తున్న బెల్టు షాపులపై పంజా విసురుతున్న భద్రాచలం పట్టణ పోలీసులు కొనసాగుతున్న పోలీసుల దాడులు బెంబేలెత్తిపోతున్న అక్రమ మద్యం దారులు చేతులెత్తేసిన సంబంధిత ఎక్సైజ్ అధికార యంత్రాంగం అని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు



# ఈజీఎస్ కూలీలకు లోకసభ ఎన్నికల ఆహ్వాన పత్రిక అందజేత






**చిట్యాల, నేటిధాత్రి:** భారత ప్రజాస్వామ్య లోక్ సభ సాధారణ ఎన్నికలు -2024 ఎన్నికల పండుగలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చిట్యాల మండలంలోని చల్లగరిగ వర్క్ సైట్ లో (ఉపాధి హామీ పని) ఉన్న కూలీలందరిని ఆహ్వాన కార్డు ద్వార ఆహ్వానించడం జరిగింది అని ఏపీవో అలీమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతి కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు . బి ఎల్ ఓ లు, ఆశ కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సిరిసిల్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చుక్క శేఖర్ ఆధ్వర్యంలో 186వ బూత్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెలి చాలా రాజేందర్ రావు ని చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి కరీంనగర్ నియోజకవర్గం అభివృద్ధి చేసుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు ఇట్టి ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి భాస్కర్ రెడ్డి నందగిరి హను మండ్లు %చీ.జ.ఔ.జ%. సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి ఎండి హమీద్ మైనార్టీ నాయకులు సలీం మహిళా నాయకులు సహిదా బిగుల్లా నస్రి న్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదు

♦బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



**మొగులపల్లి నేటిధాత్రి:** బీసీల గురించి ఆలోచించని బిజెపికి వారి ఓట్లు అడిగే హక్కు లేదని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ ప్రధాని హాయాంలోనే బీసీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అగ్రవర్ణ నాయకుల చేతిలో కీలుగు బొమ్మగా మారారన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఏర్పడిన ఇండియా కూటమి మేనిఫెస్టోలో కులగణన చేస్తామని పేర్కొందని, దీన్ని పూర్తిగా స్వాగతిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సంతకం కులగణనపై చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ప్రకటన పట్ల మహేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఇండియా కూటమికి పూర్తిగా మద్దతిస్తున్నామని, కాంగ్రెస్ గెలుపు కోసం బీసీ శ్రేణులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
11-05-2024 శనివారం



## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి



**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట,కొప్పుల గ్రామాలల్లో శాయంపేట పోలీస్ వారితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రశాంతంగా ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తూ పరకాల రూరల్ సిఐ రంజిత్ రావు , శాయంపేట ఎస్సై ప్రమోద్ కుమార్ ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. 100 మంది పోలీసులు ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు.

# రాహుల్ ప్రధాని అయ్యేది లేదు..
# రేవంత్ రెడ్డి హామీలు నెరవేర్చేది లేదు

**అభివృద్ధి పనులు జరగాలంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యం**

**హసన్ పర్తి, నేటిధాత్రి :**
గ్రేటర్ వరంగల్ పరిధిలోని వంగపహాడ్, హసన్ పర్తి లలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మీరు ఆశీర్వదిస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు చేయాలని వరంగల్ పార్లమెంట్ సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తాను. గత పది సంవత్సరాల మోడీ పాలనలో శాంతి నెలకొంది. మోడీ ప్రభుత్వంలో నాలాంటి వాళ్ళు ఎంపి గా ఉంటే మీ సమస్యలు అన్నీ తిరుతాయి అని హామీ ఇచ్చారు. ఢిల్లీలో మోడీ వరంగల్ లో నన్ను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. పేద వర్గాల సమస్యలు తెలిసిన వాడిని కేంద్రంలో కూడా పేదరికం నుండి వచ్చిన బిసి బిడ్డ ప్రధాన మంత్రిగా ఉన్నారు. మీ సమస్యలు పరిష్కారం చూపించగలగే సత్తా ఉన్న పార్టీ బిజెపి మాత్రమే నేను వరంగల్ ప్రజలకు కొత్త ఏమీ కాదు కులంతో, మతం తో పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలు నన్ను ఆదరిస్తున్నారు ఇక కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు ఇక్కడ ప్రజలకు పెద్దగా తెలియదు కాంగ్రెస్ నుండి వచ్చే వ్యక్తి కడియం శ్రీహరి బొమ్మ పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తుంది.





కడియం శ్రీహరి నే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు ఆయన కూతురు ని ఎలా నమ్ముతారు? కడియం కావ్య ను సొంత పార్టీ ఎమ్మెల్యేలు కూడా వారి మనిషి అని అంగీకరించడం లేదు ఎందుకంటే మళ్లీ ఎప్పుడు పార్టీకి వెన్నుపోటు పొడిచి వెళ్తారో అనే భయం ఉంది నా వ్యక్తిత్వం దెబ్బతిసే విధంగా మాట్లాడే కడియం శ్రీహరి కి పుట్టగతులు ఉండవు ఈ ఎన్నికల్లో కడియం శ్రీహరి చరిత్ర కంచికె ఇన్ని రోజులు ప్రజలను ప్రలోభాలకు గురి చేసి గద్దె మీద కూర్చునావ్ ఇప్పుడు అదే ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడం కోసం సిద్దంగా ఉన్నారన్నారు. రేవంత్ రెడ్డి పాలన అస్తవ్యస్తంగా తయారైంది. ప్రజలకు మంచి చేయ మని కాంగ్రెస్‌కి పట్టం కడితే హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుండు. వర్ధన్నపేట నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందే కనిపిస్తోంది. నన్ను ఓడించడం కొరకు ఎన్ని కుట్రలు చేశారో మీ అందరికీ తెలుసు. మీ కష్ట సుఖాల్లో తోడుగా ఉన్న వాడిని నా వ్యక్తిత్వం మీ అందరికీ తెలుసు మీ అందరికీ సేవ చేయడం కోసం బిజెపి పార్టీ నాకూ ఎంపి అభ్యర్థిగా బిజెపి అవకాశం కల్పించింది.
నన్ను భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత మీదే. వర్ధన్నపేటలో 2014,2018 ఎన్నికల్లో నాకూ ఇచ్చిన మెజారిటీ మళ్లీ తిరిగరాయలన్నారు.
ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మరావు, రాష్ట్ర ఎస్సి మోర్చ అధ్యక్షులు కొండేటి శ్రీధర్,హాసన్ పర్తి జెడ్పిటిసి సునీత, కార్పొరేటర్ గురుమూర్తి శివ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ జక్కు రమేష్ గౌడ్, బుద్దే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

➢ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జెడ్పిచైర్ పర్సన్ గండ్ర జ్యోతి
➢మారపల్లి సుధీర్ గెలుపుకై బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

**శాయంపేట, నేటిధాత్రి :**
శాయంపేట మండలంలో వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మారపల్లి సుధీర్ కుమార్ గెలుపు కొరకు మండలంలో వసంతపూర్, ప్రగతి సింగారం, పత్తిపాక గ్రామాల లోపనిచేస్తున్నటువంటి ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మారపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుపై ఓటువేసి గెలిపించాలని పలు గ్రామాల ప్రజలను కోరడం జరిగిందని గండ్ర జ్యోతి తెలిపింది . ఈకార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్ , మైలారం ఎంపీటీసీ గడిపె



విజయ విజయ్ కుమార్ , తహరాపూర్ ఎంపీటీసీ గొట్టిముక్కుల స్వాతి విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి మైలారం మాజీ సర్పంచ్ అరకిల్ల ప్రసాద్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ రాజిరెడ్డి ,ప్రగతి సింగారం మాజీ సర్పంచ్ సుమలత రమణారెడ్డి శాయంపేట మాజీ సర్పంచ్ వల్పదాస్ చంద్రమౌళి మండల నాయకులు మారపల్లి మోహన్ ధైనంపల్లి కరుణ బాబు, పత్తిపాక గ్రామ శాఖ అధ్యక్షుడు పసుల ప్రవీణ్, వసంతపూర్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి శాయంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేందర్,పలు గ్రామాల నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కడియం కావ్య గెలుపు కై ప్రచారం

**పరకాల, నేటిధాత్రి :**
పరకాల పట్టణయూత్ కాంగ్రెస్ మచ్చ సుమన్ ఆధ్వర్యంలో కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పరకాల పట్టణం మరియు రూరల్ యూత్ కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం మచ్చ సుమన్ మాట్లాడుతూ ప్రవేశపెట్టిన న్యాయ గ్యారంటీలను మహిళా న్యాయం,రైతు న్యాయం,శ్రామిక్ న్యాయం, సమానత్వ న్యాయం, వివరించడం జరిగింది. 2014లో అధికారంలో వచ్చిన బిజెపి పార్టీ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసపూరితమైనటువంటి ప్రకటనలతో అదేవిధంగా నోట్ పెద్ద నోట్ల రద్దు ప్రక్రియను కూడా చేపట్టిందని దేశంలోని యువతను మోసం చేసింది అధికారం చేపట్టిన వెంటనే బయటకు తీసి అకౌంట్లో 15 లక్షల రూపాయలను వేస్తామని మోస పూరితమైన ప్రకటనలతో యువతను మోసం చేసిందని అన్నారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్క



కిరణ్ మాట్లాడుతూ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ ప్రస్థానం తెలంగాణకు మణిహారమని మహాలక్ష్మి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం రెండు చేయూత 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం గృహ జ్యోతి 2 యూనిట్ల ఉచిత కరెంటు నాలుగు ఇందిరమ్మ ఇల్లు ఇంటి నిర్మాణానికి 5 లక్షల సహాయం మహాలక్ష్మి 6,30 వేలపై చీలుకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ,గ్రూప్ వన్ మెగా డీఎస్సీ,సింగరేణి ఉద్యోగాలకి నోటిఫికేషన్ జారీ వరంగల్ పార్లమెంటరీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ దొమ్మటి కృష్ణ కాంత్,పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రాంప్రసాద్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం శ్రీ రామ్ కుమార్,బాసాని సుమన్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఒంటేరు రమేష్,ఒంటేరు చందు, కొడపాక సాయి,ఎండి ఆరిఫ్,బొచ్చు కార్తీక్,బొజ్జం అనిల్,బొచ్చు కుమార్,ఎస్ కే యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా


➢కాంగ్రెస్ పార్టీలో చేరిన కన్నారావుపేట ఎంపీటీసీ రవీందర్.
➢ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



**నల్లబెల్లి, నేటిధాత్రి:**
రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు శుక్రవారం మండలంలోని కన్నారావుపేట, రంగాపురం, నారక్క పేట, బోలోని పల్లె గ్రామాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ కన్నారావుపేటఎంపీటీసీ ఏడాకుల రవీందర్, యం వి పల్లి మాజీ సర్పంచ్ ఆసం చంద్రమౌళి తో పాటు మండల స్థాయి నాయకులు పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే దొంతి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు హామీలకు ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించి అన్ని విధాలుగా ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, నాయకులు ఏడాకుల సంపత్ రెడ్డి, కర్నూరి కట్టయ్య, దేగల కృష్ణ, ఇంద్రారెడ్డి, పెంతల కొమరారెడ్డి, నల్లగొండ సుధాకర్, చెంచు కుమారస్వామి, బైరి వెంకట్, మాజీ సర్పంచ్ ఎరుకల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

**నల్లబెల్లి , నేటిధాత్రి :**
ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రంగాపూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు.గ్రామస్తులు. పోలీసుల కథనం ప్రకారం. గ్రామానికి చెందిన గుర్రం సునీల్ కుమార్ (32)తన ఇంట్లో శుక్రవారం ఉదయం విద్యుత్ సరఫరా కాకపోవడంతో సంబంధించిన విద్యుత్తు తీగను సరి చేస్తుండగా ఒక తీగ విద్యుత్ పోల్ పై మరో తీగ సునీల్ కుమార్ ఛాతికి తగలడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాడు సంఘటన గమనించిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు హుటాహుటిన ప్రైవేటు వాహనంలో ములుగు జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి సునీల్ కుమార్ మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడికి భార్య అనూష ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై రామారావు పేర్కొన్నారు.



**గ్రామంలో అలముకున్న విషాదఛాయలు..**
గ్రామానికి చెందిన గుర్రం సునీల్ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు దీంతో గ్రామంలోని విషాద ఛాయలు అలముకున్నాయి. నిరుపేద కుటుంబానికి చెందిన సునీల్ కుమార్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయారని ప్రభుత్వం మృతుడు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు..

## భక్తఆంజనేయ స్వామి దేవస్థానంలో 2000 మందికి మాలదారణ



**పరకాల, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అర్ధ మండల దీక్ష అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ మహాకార్యానికి నలుమూలల నుండి హనుమాన్ దీక్ష భక్తులు మాలాధారణ ధరించి వారి కోరికలు నెరవేరాలని మాలాధారణ చేసుకోవడం జరిగినది దాదాపు సుమారు 2000 మందికి ఆలయ ప్రధాన అర్చకులు జగన్నాధ చార్యులు మలాధారణ చేయడం జరిగింది. అనంతరం 4000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా పని చేద్దాం

**టీపీసీసీ కోఆర్డినేటర్ రవీందర్**

**కమలాపూర్ (హన్మకొండ), నేటిధాత్రి:**
బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకుడు మాట్ల రమేష్,బి ఆర్ ఎస్ నాయకులు మౌతం కుమారస్వామి,మాజీ ఉపసర్పంచ్ మౌటం రమేష్ , సీనియర్ నాయకులు, చందుపట్ల నరసింహా రెడ్డి, అంకుష్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,పుల్ల రామ స్వామి, ఐలయ్య, వెంగళ విజయ్,మాట్ల కుమార్, నాయకులు, మాట్ల సాగర్, జన్ను రమేష్, బిజెపి శనిగరపి రాజేందర్ , కిన్నెర బిక్షపతి ,గందసిరి అనిల్,వారాల శ్రీనివాస్ తదితరులను టి పి సి సి కోఆర్డినేటర్ తవుటం రవీందర్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి



చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్ల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తమ వంతు కృషి చేస్తానని అన్నారు. మాజీ ఎం పీ టి సి మౌటం కుమార్ స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్కార్ అశోక్, ప్రసాద్, చంద్రశేఖర్, సాంబయ్య, ఆడెపు శ్రీకాంత్, బండి ప్రశాంత్ ,తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వరుడి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ముందు బసవేశ్వర జయంతి వేడుకల సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బసవేశ్వర చిత్రపటానికి పూలమాలవేసి మజ్జిగ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 12 వ శతాబ్దంలో జన్మించాడని బసవన్న బసవుడు అని విశ్వగురు అని పిలుస్తారని అన్నారు. సమాజంలో కుల వ్యవస్థను, వర్ణబేదాలను ,లింగ వివక్షతను, సామూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది లింగాయత్ ధర్మం స్థాపించారని పేర్కొన్నారు. కర్ణాటకలోని భాగేవాడే ప్రాంతం జన్మస్థలం అని 12వ శతాబ్దంలో కర్ణాటక దేశాన్ని పాలించాడని అలాగే ప్రత్యేకంగా ఐదు రూపాయల నాణంపై బసవేశ్వరుని చిత్రీకరించబడ్డ గొప్ప మహానుభావుడు బసవేశ్వరుడు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ వడ బలిజ సంక్షేమ సంఘం గౌరవ ఆధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్,శానా ఉమామహేశ్వర్,అధ్యక్షులు మహాదేవుని రాజవీరు,కార్యదర్శి మహాదేవుని జగదీష్,ఉపాధ్యక్షులు కాపాటి నాగేందర్,కోశాధికారి కల్పకూరి రాజేందర్, కొటారి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రంలో పాంచ్ న్యాయ్ పథకాలతో కాంగ్రెస్ పార్టీ

- ఎన్నికల పోరాటంలో పంచ పాండవులుగా కాంగ్రెస్ పార్టీ..
- చరిత్రకు విద్దూరంగా మోడీ అయోధ్యలో రాముని ప్రాణప్రతిష్ట..
- కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంవత్సరానికి 30 లక్షల ఉద్యోగాలు..
- ఏఐసీసీ జాతీయ కో ఆర్డినేటర్. టి పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి
- ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి గౌడ్.



**నర్సంపేట, నేటిధాత్రి :**
కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యువ న్యాయం, నారి న్యాయం, రైతు న్యాయం,శ్రామిక న్యాయం, సామాజిక న్యాయం అనే పాంచ్ న్యాయ్ పథకాలతో మేనిఫెస్టో విడుదల చేసి దేశ వ్యాప్తంగా ఎన్నికల బరిలో దిగిందని ఏఐసీసీజాతీయ కో ఆర్డినేటర్. టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి,మహబూబాబాద్,వరంగల్,భువనగిరి పార్లమెంట్ పరిది ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ ఇంఛార్జి ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి గౌడ్ అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అమరుల త్యాగాలతో రాష్ట్రాన్ని సాధించుకున్న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఇక్కడి ప్రజలకు వెన్నుపోటుగా బీఅర్ఎస్ పార్టీ ఇతర రాష్ట్రాలతో కలిసిందని దీంతో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అందుకే ఓడిపోయిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చి ఇక్కడి ప్రజలకు న్యాయం చేసిందన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు వారి పదవుల త్యాగం తెలంగాణ ప్రకటనకు మార్గం అయ్యిందని తెలిపారు. దేశంలో అనేక కాంగ్రెసేతర ప్రధానిలు ఇప్పటి వరకు మతాల పేరుతో మాట్లాడలేదని,హిందూ ముత్తైదువుల తాళిబొట్టు, హిందూ సమాజాన్ని పిరికి సమాజంగా తయారు చేసింది ప్రధాని మోడీ కాదా అని ప్రశ్నించారు.
భర్త లేదని రాష్ట్రపతి ద్రౌపతి మూర్మాను అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్టకు పిలువని దేశ ప్రధాని నరేంద్ర మోడీ తన బార్య ఉండి కూడా సనాతన ధర్మానికి,చరిత్రకు విరుద్ధంగా రామ మందిరంలో విగ్రహ ప్రాణప్రతిష్ట ఎలా చేసావు అని ప్రధానిపై మండిపడ్డారు. అనాడు యజ్ఞం చేయడానికి రాముడు కూడా బంగారు సీత విగ్రహాన్ని పెట్టుకొని యాగం చేశాడని మరోసారి గుర్తుకు చేశారు. మూడు నల్లచట్టాలను తెచ్చి వందలాది రైతులకు పొట్టన పెట్టుకున్న ది మోడీ ప్రభుత్వం ఇప్పుడు మతాల పేరుతో విధ్వంసం సృష్టిస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చామని నేడు కేంద్రంలోని ఐదు గ్యారంటీల పథకాలతో అధికారంలోకి రాబోతున్నాయని ఇప్పటికే ఆయా రాష్ట్రంలో జరిగిన మొదటి ఫేజ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ,రెండో ఫేజ్ లో జరిగిన ఎన్నికల్లో ఫిఫ్టీ ఫిఫ్టీ ఉన్నామని అలాగే మూడో దఫా ఎన్నికల్లో కాంగ్రెస్ మెజార్టీలో ఉన్నామని తెలుపుతూ ఇప్పుడు జరుగబోయే ఎన్నికల్లో కలిపి ఇండియా కూటమి ఐదు గ్యారంటీలతో 300 సీట్లతో హస్తినను హస్తగతం చేసి ఎర్రకోటపై జెండా ఎగురవేస్తామని వెంకటస్వామి గౌడ్ ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సంవత్సరానికి 30 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ ఒక దళిత బిడ్డ మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో నడుస్తున్నదని దీంతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగటం తప్పదని ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి గౌడ్ పేర్కొన్నారు. నేను గత 35 ఏండ్ల క్రితం అర్ఎస్ఎస్ లో పనిచేశానని హిందూ సనాతన ధర్మాల గురించి మాకు తెలువదా అని ప్రధాని మోడీ,కేంద్ర మంత్రి అమిత్ షా లను ఆయన ప్రశ్నించారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో మాలోతు కవితకు ఓటు వేస్తే వృదానే అని గతంలో ఇక్కడి నుండి గెలిచి కేంద్ర మంత్రిగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ అని తెలుపుతూ మరోసారి ఈ ఎన్నికల్లో గెలిపించుకోవాలని ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి గౌడ్ కోరారు. ఈ సమావేశంలో పీసీసీ కో ఆర్డినేటర్ కొర్ర రాజన్న,వెంకన్న,లింగారెడ్డి,తిరుమల్,రవి తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు నిర్లక్ష్యం



**మహబూబ్‌నగర్, నేటిధాత్రి :**
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు నిర్లక్ష్యానికి గురైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు –రంగారెడ్డి ప్రాజెక్టు కేసీఆర్ ధన దాహానికి బలైందన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 4వేల కోట్లతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు సిద్ధమైందన్నారు. కొంత కాలంగా పెండింగ్‌లో కృష్ణా, వికారాబాద్ రైల్వే లైన్ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. పాలమూరు జిల్లా అభివృద్ధిని అడ్డుకునేందుకు ఈ ప్రాంత నేతలు కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇక్కడి నేతలు ఢిల్లీ సుల్తానులకు బానిసలై పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా, పాలమూరుకు రైలు రాకను అడ్డుకుంటున్నారని అన్నారు. పాలమూరు అభివృద్ధికి కృషి చేస్తుంటే కొందరు ఇంటి దొంగలే కాంగ్రెస్ ను అడ్డుకునేందుకు బొడ్డున కత్తి పెట్టుకుని తిరుగుతున్నారని అన్నారు. ప్రధాని మోదీ మనమీద దండయాత్ర చేస్తున్నాడని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. మోదీ లక్ష్యం రాజ్యాంగం మార్చడం, రిజర్వేషన్లు రద్దు చేయడమే..బీజేపీకి ఓటువేస్తే ..రిజర్వేషన్లను రద్దు చేయాలని తీర్పు ఇచ్చినట్లే అన్నారు. బీజేపీ గెలిస్తే మతాల మధ్య చిచ్చు..మనుషుల మధ్య పంచాయతీ పెడ్తదు..బీజేపీ గెలిస్తే అభివృద్ధి ఎక్కడికక్కడ ఆగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాంతం ప్రశాంతంగా ఉంది.. అంతర్జాతీయ పెట్టుబడులు వస్తున్నాయి..ఈ ప్రాంతానికి పరిశ్రమలు వస్తున్నాయి. మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది..బీజేపీకి ఓటేస్తే పొద్దున లేస్తే పంచాయతీలే అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తరప్రదేశ్ లో బీజేపీ అధికారంలో ఉంది.. అక్కడ ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు.బీజేపీ ఉద్దండ నేతలు ఉత్తర ప్రదేశ్ నుంచి ఉన్నారు. మరి ఎందుకు పెట్టుబడులు రావడం లేదని ప్రశ్నించారు. బీజేపీ పెట్టే పంచాయతీలు, ఆ పార్టీ చిమ్ముతున్న విషయంతో ఉత్తరప్రదేశ్ సర్వ నాశనం అయిందన్నారు. దేశరాజధానికి దగ్గరగా ఉన్న నోయిడాలో బీజేపీ పంచాయతీలతో అభివృద్ధి లేదన్నారు. అదే పక్కన గురుగ్రామ్ కు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయన్నారు రేవంత్ రెడ్డి. ఇవాళ తెలంగాణకు కూడా మంచి అవకాశం ఉంది.. 2004 నుంచి 2014 మధ్య కాలంలో అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి హయాంలో హైదరాబాద్ కు ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ ఎయిర్ పోర్టు వచ్చింది.. ఐటీ పరిశ్రమలు వచ్చాయన్నారు. మెట్రో రైలు వచ్చింది.. కృష్ణా గోదావరి నీళ్లు వచ్చాయన్నారు. వేల కోట్ల పెట్టుబడులు, లక్షలాది మందికి ఉపాధి లభించిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉంది.. ఇవాళ తెలంగాణకు కూడా మంచి అవకాశం ఉంది..ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు నీళ్లిస్తామన్నారు. ఇక్కడ వంశీచంద్‌ను గెలిపించాలన్నారు.

# బీజేపీ ఎజెండాలో పేదలు లేరు.. పెద్ద పెద్ద గద్దలున్నారు




**రాజన్న సిరిసిల్ల, నేటిధాత్రి :**
బీజేపీ ఎజెండాలో పేదలు లేరు కానీ పెద్ద పెద్ద గద్దలు ఉన్నారని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు చేసిందేమీ లేదని కేసీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.
రాజన్న సిరిసిల్ల జిల్లా.. దేవుని పేరు కూడా ఉండాలని వేములవాడ రాజన్న పేరును సిరిసిల్ల జిల్లాకు పెట్టుకున్నాం. లోక్‌సభ ఎన్నికల్లో మూడు పార్టీలు రంగంలో ఉన్నాయి. ఏ పార్టీలు ఏం చేశాయో మీకు అందరికీ బాగా తెలుసు. నిన్న ఈ వేములవాడకు ప్రధాని మోదీ వచ్చారు. ఆయన పక్కనే బండి సంజయ్ ఉన్నాడు. దేశం కోసం ధర్మం కోసం అని మాట్లాడే ప్రధాని మోదీ, హిందూ హిందూ అని మాట్లాడే బండి సంజయ్ వేములవాడకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. వేములవాడ దేవస్థానాన్ని బాగు చేస్తామని చెప్పారా..? అది కూడా లేదు. ఇరుకుగా ప్లేస్ ఉందని చెప్పి నేను అక్కడొచ్చి 35 ఎకరాలు ఇప్పించి అభివృద్ధి చేసే ప్రయత్నం చేశాను. బండి సంజయ్ రూపాయి అడగలేదు.. మోదీ ఇవ్వలేదు అని కేసీఆర్ మండిపడ్డారు.
ఇది చేనేతలు ఎక్కువగా నివసించే ప్రాంతం. గతంలో చేనేతల ఆత్మహత్యలు జరిగితే కన్నీళ్లు పెట్టుకున్నా.. బాధపడ్డాను. అనేక స్కీమ్స్ తెచ్చి బతుకమ్మ చీరలు, స్కూల్ డ్రస్సులు, క్రిస్మస్, రంజాన్ కానుకలు ఆర్డర్లుగా ఇచ్చి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాం. రూ. 372 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇవ్వమని అడిగితే నిరోధ్‌లు, పాపడలు అమ్ముకోండని కాంగ్రెస్ నేతలు అంటే కోపం వచ్చి ఒక మాట అన్నాను. దాంతో నా మీద 48 గంటల నిషేధం పెట్టారు. చేనేత, పద్మశాలిలను అవమానించారని మాట్లాడితే నిషేధం పెట్టారు. దేశంలో తొలిసారి చేనేత మీద జీఎస్టీ వేసిన మొదటి ప్రధాని మోదీ. ఏ ప్రధాని కూడా చేనేతపై జీఎస్టీ విధించలేదు. కానీ మోదీ విధించారు. చేనేతలకు ఉన్న ఇన్సూరెన్స్‌తో పాటు అన్ని స్కీమ్స్ రద్దు చేశారు మోదీ. చేనేత కార్మికులంటే లెక్కనే లేదు. బీజేపీ ఎజెండాలో పేదలు, కార్మికులు, రైతులు, ఆటో రిక్షా కార్మికులు ఉండనే ఉండరు. పెద్ద పెద్ద గద్దల ఎజెండా ఉంటది. అదానీ అంబానీ లాంటి లక్షల కోట్ల శ్రీమంతులకు కార్పొరేట్ ట్యాక్సులు రద్దు చేస్తరు తప్ప పేదవాళ్లకు మంచి చేయలేదు అని కేసీఆర్ మండిపడ్డారు.
2014లో నేను ప్రధానిగా గెలిచిన తర్వాత 15 లక్షలు ఇస్తానని చెప్పాడు. 15 లక్షలు కాదు.. పదిహేను రూపాయాలు కూడా రాలేదు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ రాలేదు. అచ్చేదిన్ రాలేదు. బేటీ పడావో బేటి బచావో వచ్చిందా..? జన్ ధన్ ఖాతా ఏమైనా జరిగిందా%?%? డబ్బాలో రాళ్లు వేసి ఊపినట్టే కానీ ఏం జరగలేదు. ఎవరికి కూడా న్యాయం జరగలేదు. గొల్లకుర్మలకు గొర్రెలు ఇస్తుంటే అడ్డు పడ్డరు. మోదీ గెలిస్తే పెట్రోల్, డిజీల్ ధర 400 దాటుతది. మోసపోతే గోసపడుతాం.. జాగ్రత్త అని మనవి చేస్తున్నా అని కేసీఆర్ పేర్కొన్నారు.

# మేమంతా క్రికెట్ జట్టు లాగా ఉన్నాం

**హైదరాబాద్, నేటిధాత్రి :**
క్రికెట్ టీమ్ లాగా మేము పటిష్ఠంగా ఉన్నామని ఇండియా కూటమి గెలుస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకునే సత్తా మాకుంది. మేం 11 మందిమి మంచి టీమ్‌గా పని చేస్తున్నాం. మా ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేమీ లేదు. రేవంత్ సీఎంగా, భట్టి డిప్యూటీ సీఎంగా, మేం మంత్రులుగా కలిసి పనిచేస్తున్నాం. మేమంతా క్రికెట్ టీంలా పనిచేస్తున్నాం' అని మంత్రి ఉత్తమ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ వ్యవస్థను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని విమర్శించారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి పార్లమెంట్‌లో ఎక్కువ మంది ఎంపీలను సస్పెండ్ చేసింది బీజేపీ ప్రభుత్వమని.. బిల్లుల మీద కనీసం చర్చ కూడా చేయరన్నారు. దేశాన్ని బనానా రిపబ్లిక్‌గా మార్చారన్నారు. మరొకసారి మోదీ ప్రధాని అయితే పాకిస్థాన్, రష్యా, నార్త్ కొరియా లాగా దేశం తయారవుతుందని వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ హయాంలో పార్లమెంటులో ఒక్కటైనా చర్చ జరిగిందా అని ప్రధాని మోదీపై విమర్శలు చేశారు. పార్లమెంట్ వ్యవస్థను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని ఆరోపించారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి పార్లమెంట్ లో ఎక్కువ మంది ఎంపీలని సస్పెండ్ చేసింది బీజేపీ ప్రభుత్వమని ఫైర్ అయ్యారు. .బిల్లుల మీద కనీసం చర్చ కూడా చేయరని విమర్శించారు. ఈడీ, సీబీఐ, ఇన్కమ్ ట్యాక్స్ కేస్ లు ప్రతిపక్ష పార్టీల నేతల మీద పెడతారని మరొక సారి బీజేపీ వస్తే పార్లమెంటరీ డేమక్రసి ఉండదని తెలిపారు. మోదీ ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. అగ్నివీర్ దేశ రక్షణకు మంచిది కాదని తెలిపారు. దేశాన్ని ఎలా విభజించాలనీ బీజేపీ ఆలోచన చేస్తుందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణలో ఓటు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ ఉండదని బీఆర్ఎస్ త్వరలోనే వీఆర్ఎస్ తీసుకుంటుంది. కాళేశ్వరం విషయం లో జరిగిన తప్పులకు కెసీఆర్ జనాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ వాళ్ళు ఇప్పటికే చాలా ప్రభుత్వాలు కూల్చారు..కానీ తెలంగాణ లో బీజేపీ వాళ్ళ ఆటలు ఇక్కడ సాగవని అన్నారు. ఈడీ, సీబీఐ, ఇన్కమ్ ట్యాక్స్ కేసులు ప్రతిపక్ష పార్టీల నేతల మీద పెడతారని మండిపడ్డారు. మరోసారి బీజేపీ వస్తే పార్లమెంటరీ డెమోక్రసీ ఉండదన్నారు. మోదీ ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదన్నారు. మోదీ ప్రభుత్వం ఎస్ఎస్‌పీకి చట్ట బద్ధత కల్పిస్తామని చెప్పారని.. ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ స్కీం కింద ఒక్క ఇల్లు కూడా కట్టలేదన్నారు. అగ్నివీర్ దేశ రక్షణకు మంచిది కాదని తెలిపారు. ప్రధాన మంత్రిగా మోదీ దిగజారి మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. బీజేపీకి తెలంగాణలో ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ ఉండదంటూ సంచలన కామెంట్స్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సున్నా సీట్లు వస్తాయని అన్నారు. బీఆర్ఎస్ త్వరలోనే వీఆర్ఎస్ తీసుకుంటుం దంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ప్రభుత్వం ప్రైవేట్ దళారిలకు అమ్మిందని ఆరోపించారు. ఇరిగేషన్‌ను కేసీఆర్ సర్వ నాశనం చేశారన్నారు. కాళేశ్వరం విషయంలో జరిగిన తప్పులకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# నేడు సాయంత్రం నుంచి 48 గంటలు వైన్స్ షాపులు బంద్



**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఎన్నికల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో మద్యం షాపులు బంద్ కానున్నాయి. ఎన్నికల నేపథ్యంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో 48 గంటల పాటు మద్యం విక్రయాలను నిలిపివేస్తున్నారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు అంటే ఎన్నికలు ముగిసేంత వరకు రెండు రాష్ట్రాల్లోనూ మద్యం దుకాణాలను బంద్ చేయనున్నారు. ఈ మేరకు ఆదేశాలు జారీ అయ్యాయి.

# దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి లక్ష్యం



**నల్గొండ, నేటిధాత్రి :**
దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి లక్ష్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికలు భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు, రాజ్యాంగాన్ని తీసివేసే బీజేపీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని తెలిపారు. దేశపు రాజ్యాంగాన్ని మార్చాలనుకోకపోతే కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో శుక్రవారం మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు. పదేళ్లలో దేశంలోని సంపదని, ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ఆత్మీయ మిత్రులకు ధారాదత్తం చేశారని మండిపడ్డారు. మోదీ తెలంగాణ కోసం ఏం చేశారో చూపించాలని ప్రశ్నించారు. జవహర్ లాల్ నెహ్రూ కాలంలో స్థాపించిన పెద్ద సంస్థలను మోదీ తీసేశారని విరుచుకుపడ్డారు. ఎలక్ట్రో బాండ్ పేరుతో చందాలు ఇచ్చిన వారికే మోదీ దందాలు ఇచ్చారని విమర్శించారు. తమకు అనుకూలంగా ఉండే వారిపై రూ. 13వేల కోట్ల ట్యాక్స్ వేసి ఇబ్బంది పెట్టారని ధ్వజమెత్తారు. ఐటీఐఆర్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ మోదీ హామీలు ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. ఐదు రోజుల్లోనే పసుపు బోర్డు వేస్తామని చెప్పిన మోదీ వాగ్దానం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలనలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు నెర వేర్చిందని పేర్కొన్నారు. 2024 ఆగస్టు 15 నాటికి రైతుల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. నిజాం చక్కెర ఫ్యాక్టరీ తెరిచి చూపిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పాంచ్ న్యాయ్, 25 గ్యారెంటీలను అమలు చేస్తామని మాటిచ్చారు. కులగణన, జనగణన చేసి అందరికీ న్యాయం చేస్తామని ఉద్ఘాటించారు. కుల గణన చేశాక ఇంట్లో ఓ మహిళకి రూ.లక్ష నగదు జమ చేస్తామని తెలిపారు. ఈ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మూత పడటం ఖాయమని హెచ్చరించారు. బీజేపీకి అంతర్గతంగా బీఆర్ఎస్ పార్టీ మద్దతిస్తే ఆ పార్టీకి ఒక్క సీటూ రాదని చెప్పుకొచ్చారు. మోదీ అబద్ధపు మాటలతో ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీకి టెంపోలు, ఆటోల్లో డబ్బులు వస్తే మోదీ, అమిత్ షా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆయనకు ధైర్యం ఉంటే అదానీ, అంబానీ మీద రైడ్స్ చేయించాలని సవాల్ విసిరారు. నల్లధనం తెస్తానన్న మోదీ ప్రజలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నా మోదీ ఇచ్చారా అని నిలదీశారు. ల్గ÷తుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చేశారా అని అడిగారు. మోదీ అబద్దాలు చెప్పే వారికి అబద్దాల నాయకుడని విమర్శించారు. మోదీకి తెలంగాణలో ఒక్క సీటు వచ్చినా రాజ్యాంగం అభద్రతలో పడుతుందని హెచ్చరించారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే పౌరుల ప్రాథమిక హక్కులు కోల్పోతారని అన్నారు. స్వాతంత్య్రం కోసం వారింట్లో ఎవరూ ప్రాణ త్యాగం చేయలేదని.. కాంగ్రెస్ పార్టీ నాయకుల త్యాగం చేశారని మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. ఈ సభలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఊరట

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
లిక్కర్ స్కాం కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు సుప్రీమ్ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది జూన్ 1వరకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. దీంతో సార్వత్రిక ఎన్నికల వేళ కేజ్రీవాల్‌కు ఊరట లభించిందని చెప్పాలి. అయితే కవితకు మాత్రం బెయిల్ దక్కలేదు. ఈ క్రమంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు కూడా కేజ్రీవాల్‌కు అనుమతిస్తూ సుప్రీమ్ కోర్టు నిర్ణయం తీసుకుంది. గతంలో రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ ను కొట్టివేయగా కేజ్రీవాల్ సుప్రీమ్ కోర్టును ఆశ్రయించారు. పిటిషన్ పై విచారణ జరిపిన ధర్మాసనం శుక్రవారం బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. అయితే, జూన్ 2న మళ్ళీ కోర్టులో సరెండర్ కావాలని ఆదేశించింది. కాగా, కేజ్రీవాల్ జూన్ 5వరకు బెయిల్ ఇవ్వాలని కోరారు. కేజ్రీవాల్ అరెస్ట్ అయిన 50రోజుల తర్వాత బెయిల్ మంజూరైంది. దీంతో ఆప్ పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. సుప్రీమ్ నిర్ణయం పట్ల ఢిల్లీ మేయర్ హర్షం వ్యక్తం చేశారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ పై ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు ఈడీకి నోటీసులు జారీ చేసింది. దీనిపై మే 24న సమగ్ర విచారణ జరుపుతామని వాయిదా వేసింది. సిబిఐ కేసులో కవిత ఢిల్లీ హైకోర్టులో బెయిల్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. ఇది మే 13న విచారణకు వచ్చే అవకాశం ఉంది. జ్యూడిషియల్ కస్టడీలో ఉన్న కవిత బెయిల్ కోసం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ను ఆశ్రయించారు. కోర్టు బెయిల్ పిటిషన్లను తిరస్కరించడంతో కవిత ఢిల్లీ హైకోర్టు ను ఆశ్రయించారు. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను ఇవాళ ఢిల్లీ హైకోర్టు విచారించగా ఈడీకి నోటీసులు జారీ చేసింది. సమగ్ర విచారణ కోసంమే 24 కు వాయిదా వేసింది. మార్చి 15 న అరెస్టయిన కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు.

# అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్

**హుస్నాబాద్, నేటిధాత్రి :**
కాంగ్రెస్ నేతలు అన్నివర్గాల ప్రజలను మోసం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారని, 5 నెలలవుతున్నా దిక్కులేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం రివర్స్ గేర్‌లో నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ నిరంతరం ఉండేదని, ఇప్పుడు నిత్యం సరఫరా నిలిచిపోతున్నదన్నారు. రైతులు, నిరుద్యోగులను ఈ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు.
కల్యాణ లక్ష్మి చెక్కు బౌన్స్ అయింది.. తులం బంగారం తుస్సుమన్నదని చెప్పారు. పెండ్లి చేసుకున్న వాళ్లకు తులం బంగారం ఇస్తామన్న హామీ అమలు కాలేదన్నారు. పైగా కాంగ్రెస్ వచ్చాక బంగారం ధరలు కొండెక్కాయని, కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ నిలిచిపోయిందని చెప్పారు. కేసీఆర్ కిట్లు ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రియాంక గాంధీ గతంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి హుస్నాబాద్‌కు వచ్చినప్పుడు తాము గెలిస్తే ఇక్కడ మెడికల్ కాలేజీ ఇస్తామని చెప్పారని గుర్తించారు. ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. మహిళల ఖాతాల్లో రూ. 2500 జమ చేశామని రాహుల్ గాంధీ చెప్పారని, ఆయన అబద్దాల గాంధీగా మారారని చెప్పారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, రూ. 15 వేల రైతుబంధు, ధాన్యానికి రూ. 500 బోనస్ రాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం హైదరాబాద్ సరూర్‌నగర్‌లో నిర్వహించిన రాహుల్ గాంధీ మీటింగ్ తుస్ మన్నది. 30 వేల కుర్చీలు వేసి కూలర్లు పెడితే పట్టుమని 3 వేల మంది కూడా రాలేదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి రోడ్డు మీదకి పోయి లోపలకు రండని బ్రతిమిలాడిన ఎవరూ వస్తలేరని చెప్పారు.

# పదేళ్లుగా దోచుకున్న బీఆర్ఎస్

**నారాయణపేట, నేటిధాత్రి :**
పదేళ్లుగా తెలంగాణను బీఆర్ఎస్ దోచుకుంటే.. ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటుందని ప్రధాని మోదీ చెప్పారు. గడిచిన పదేళ్లలో తెలంగాణకు ఇచ్చిన లక్షల కోట్లు బీఆర్ఎస్ జేబులు నింపుకుందని ప్రధాని మోదీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేటలో నిర్వహించిన బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు. 'నా పాలమూరు సోదర, సోదరీమణులకు హృదయ పూర్వక నమస్కారాలు. జోగులాంబ తల్లి పాదాలకు నమస్కరిస్తున్నా అంటూ తెలుగులో మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎన్నో కష్టాలకు ఓర్చి తనను ఆశీర్వదించేందుకు వచ్చిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా తెలంగాణను లూటీ చేస్తుందన్నారు. టుక్‌డే టుక్‌డే గ్యాంగ్ అంతా కలసి వస్తున్నారని ప్రధాని మోదీ ఇండియా కూటమిపై ఘాటు విమర్శలు చేశారు. వీరిని నమ్ముకుంటే దేశం ముక్కలయినా పట్టించుకోరని అన్నారు. మోదీ గ్యారంటీ అంటే అభివృద్ధి, భద్రతకు గ్యారంటీ అన్నారు ప్రధాని మోదీ. నా గ్యారంటీలు అన్నీ గ్యారంటీగా అమలవుతాయన్నారు. మోదీ గ్యారంటీ అంటే అన్ని వర్గాల అభివృద్ధికి గ్యారంటీ అన్నారు. పదేళ్లలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం రూ.లక్షల కోట్లు ఇచ్చిందని, ఆ నిధులన్నీ అవినీతి ఏటీఎంలోకి వెళ్లాయని ప్రధాని మోదీ విమర్శించారు. గతంలో భారాస ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటున్నాయని ఆరోపించారు. భారాస సర్కారు.. కాళేశ్వరం పేరిట లూటీ చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా భారాస దారిలోనే వెళ్తోందని ని విమర్శించారు. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తోందని దుయ్యబట్టారు. తాను ఎవరి పేరూ చెప్పకపోయినప్పటికీ.. ఆర్ఆర్ ట్యాక్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని, దీనిని బట్టి ఆ ట్యాక్స్ ఎవరు వసూలు చేస్తున్నారో అర్థమవుతోందని అన్నారు. మోదీ గ్యారంటీ అంటే.. దేశ అభివృద్ధికి గ్యారంటీ, విశ్వవేదికపై భారత గౌరవానికి గ్యారంటీ, ఇచ్చిన హామీలు నెరవేరతాయన్న గ్యారంటీ. మహబూబ్‌నగర్ ప్రాంతాన్ని భారాస, కాంగ్రెస్ నేతలు తమ స్వార్థానికి వాడుకున్నారు. ఈ ప్రాంతానికి కృష్ణా, తుంగభద్ర నదుల ఆశీర్వాదం ఉంది. సాగునీటి ప్రాజెక్టుల కోసం వేల కోట్లు ఇచ్చినప్పటికీ ఈ రాష్ట్రం సద్వినియోగం చేసుకోలేదు. ఇప్పటికీ ఈ ప్రాంత ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ రాకుమారుడు ఎన్నికలు రాగానే విద్వేష విషం చిమ్ముతున్నారు. ఆయన రాజగురువు మనల్ని రంగు ఆధారంగా విభజిస్తున్నారు. శరీర రంగును బట్టి దక్షిణ భారత్ వాళ్లు ఆఫ్రికన్లు అని మాట్లాడారు. కాంగ్రెస్‌కు హిందువులు, వారి పండుగలు అంటే ఇష్టం లేదు. హిందువులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చేయాలని కాంగ్రెస్ చూస్తోంది. కులాలు, మతాల పేరిట దేశాన్ని విభజించాలని కాంగ్రెస్ చూస్తోంది. మతపరమైన రిజర్వేషన్లను అంబేడ్కర్ కూడా వ్యతిరేకించారు. అలాంటి రిజర్వేషన్లు ఇస్తే.. మతమార్పిడులు పెరుగుతాయి. కాంగ్రెస్ అంటే అభివృద్ధి నిరోధకులు, దేశ వ్యతిరేకులు. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్, భారాస కుమ్మక్కయ్యాయి' అని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. పరిశ్రమలకు సంబంధించి కాంగ్రెస్ ఫేక్ వీడియోల ఫ్యాక్టరీని ఓపెన్ చేసిందన్నారు. వచ్చే రాగానే అది బీఆర్ఎస్ జీరాక్స్ కాపీగా మారిపోయిందన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో ఎంత లూటీ చేసిందో.. కాంగ్రెస్ కొన్ని నెలల్లో అంత లూటీ చేయాలని ప్రయత్నిస్తోందన్నారు. పరిశ్రమల గురించి చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు ఫేక్ వీడియోల ఫ్యాక్టరీని ఓపెన్ చేసిందన్నారు. కాళేశ్వరం పై విచారణకు కాంగ్రెస్ ఎందుకు ముందుకు రావడంలేదని ప్రశ్నించారు. మహబూబ్ నగర్ ప్రజలను బీఆర్ఎస్ , కాంగ్రెస్ నేతలు తమ స్వార్థ ప్రయోజనాలకోసం వాడుకుంటున్నారని మోదీ విమర్శించారు. తెలంగాణ వచ్చినంక కేసీఆర్ ను నమ్మి గెలిపిస్తే మహబూబ్ నగర్ ప్రజలను మర్చిపోయారన్నారు .. ఇప్పుడు కొత్త ముఖ్యమంత్రి కూడా ఈ ప్రాంతం నుంచి గెలిచారు. కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తుందన్నారు. మహబూబ్ నగర్ ప్రాంతంలో కృష్ణ, తుంగభద్రా నదులు ప్రవహిస్తున్నా.. రైతులకు చుక్క నీరందడం లేదన్నారు. ఈ తీరు మారాలంటే బీజేపీ ప్రతినిధి ఉండాలని ప్రధాని మోదీ అన్నారు. ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తు కోసం అని తెలంగాణా ప్రజలకు తెలుసునని చెప్పారు. కాంగ్రెస్ నేతలు చేసిన వాగ్దానాలు జనాలను మోసం చేసేవే అని ఆరోపణలు చేశారు..మోదీ గ్యారెంటీ అంటే.. దేశ భద్రతకు.. పేదలకు మూడు కోట్ల ఇళ్లను ఇచ్చే గ్యారంటీ అని తెలిపారు. మోదీ గ్యారంటీ అంటే గ్యారెంటీగా పూర్తయ్యే గ్యారెంటీ అని చెప్పుకొచ్చారు.పదేళ్లలో దేశం చాలా అభివృద్ధి చెందిందని తెలిపారు. తెలంగాణ కోసం లక్షల కోట్ల రూపాయల పంపించానని.. కానీ అవినీతి బీఆర్ఎస్ జేబులు నింపుకుందని... ఇపుడు కాంగ్రెస్ నేతలు నింపుకుంటున్నారని మండిపడ్డారు.
తెలంగాణలో మొన్నటి అసెంబ్లీ ఎ.న్నికల్లో కాంగ్రెస్ ఎన్నో వాగ్దానాలు చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది.. కానీ బీఆర్ఎస్ కన్నా ఎక్కువ అవినీతి జరుగుతుందాని విమర్శించారు.

# ఎన్నికల తరవాత కాంగ్రెస్ ప్రభుత్వం ఔట్

**నిజామాబాద్, నేటిధాత్రి :**
పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కూలడం ఖాయమని నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ అన్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకటరెడ్డి తలచుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ రోజులు పట్టదని అర్వింద్ చెప్పారు. వారిద్దరే ఇందుకు సమర్థులని అన్నారు. దేశం మొత్తం మీద కాంగ్రెస్ రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉందని..అవి కూడా ఎక్కువ రోజులు ఉండవన్నారు. అబద్దాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తొందరగా కూలిపోవాలని మొక్కి వెళ్ళి ఓటెయాలని ప్రజలను కోరారు. వేల్పూర్‌లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఎంపీ అరవింద్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అరవింద్. దేశంలో హిందు, ముస్లింలకి లొల్లి నడుస్తలేదని..ఇస్లాం, ఇస్లాం వ్యతిరేకులకి మధ్య లొల్లి నడుస్తుందన్నారు. కాంగ్రెస్ కి ఓటు వేయాలని ఉగ్రవాద సంస్థలు లెటర్స్ రాస్తున్నాయని అర్వింద్ ఆరోపించారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో తాము రెండంకెల స్థానాలు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కవిత అక్రమాలు చేసి జైలుకు వెళ్లిందని, అలాంటి పరిస్థితి వస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. తెలంగాణలో తమ పార్టీకి ఇంత సానుకూలమైన ఎన్నికలను గతంలో తాను ఎప్పుడూ చూడలేదన్నారు.
ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, వాటిపై కాంగ్రెస్ ప్రచారాన్ని ప్రజలు నమ్మడంలేదని అన్నారు. ఎన్నికల్లో భాజపాను, కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడం, నిందలు వేయడం భారాస, కాంగ్రెస్‌లకు సాధారణమైపోయిందని విమర్శించారు. కేంద్రంలో సుస్థిర పాలన, స్థిరమైన ప్రభుత్వం, సమర్థ నాయకత్వంతో దేశం, తెలంగాణ అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ప్రజలు కూడా ప్రధాని మోదీ నేతృత్వంలోని భాజపాను ఆశీర్వదించాలని కోరారు. కేంద్రం నిధులు ఇవ్వలేదని, ఏమిచ్చిందని అడగడం ఫ్యాషన్ అయిపోయిందని, అసెంబ్లీ ఎన్నికలప్పుడే తెలంగాణకు కేంద్రం ఏమి ఇచ్చిందో స్పష్టంగా వివరించామని అర్వింద్ అన్నారు. కేంద్రంతో సఖ్యతతో ఉంటా అని అన్న సీఎం రేవంత్ ఇప్పుడు ఓట్ల కోసం ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.లోక్‌సభలో మా పార్టీ ఎక్కువ సీట్లలో గెలుస్తుందని తెలుసుకుని సీఎం రేవంత్‌రెడ్డి భాజపాపై అభాండాలు వేస్తున్నారని అన్నారు. బట్ట కాల్చి మీదవేసే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు, హామీలు అమలు చేయక పోవడంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ సంతకంతో అప్పట్లో పత్రాలు ఇచ్చారు. ఓట్లు వేయించుకుని సీఎం రేవంత్‌రెడ్డి వాటిని మరచిపోయారు. ఆ అంశాలు కాకుండా వేరే అన్నింటి గురించి మాట్లాడుతున్నారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రజలు తాను ఏం చెబితే అది వింటారని అనుకునేవారు. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి కూడా అలాగే వ్యవహరిస్తున్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించారు. కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. పదేళ్లలో కేంద్రం రాష్ట్రంలో రూ. 9 లక్షల కోట్లకు పైగా వ్యయం చేసింది. రామగుండం యూరియా ఫ్యాక్టరీ వచ్చింది. మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటైంది. రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రారంభమైంది. సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ వచ్చింది. రక్షణ రంగంలో అనేక కొత్త యూనిట్‌లు వచ్చాయి. రూ. 26 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్ వచ్చింది. 1,600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్ట్ వచ్చింది. రానున్న రోజుల్లో తెలంగాణకు ఏవి హక్కుగా రావాలో అవి తీసుకువస్తాం అన్నారు.

# కేసీఆర్...



# నన్ను ఓడించేందుకు ముస్లింలంతా ఒక్కటి కావాలంటావా?

- ♦హిందువుల ఓట్లు నీకు అక్కర్లేదా?
- ♦20 శాతం ఓట్లు కోసం 80 శాతం హిందువులను కించపరుస్తావా?
- ♦హిందువులారా.... మీ సత్తా ఏందో కేసీఆర్ కు మళ్లీ రుచి చూపించండి
- ♦కేసీఆర్... నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తా....
- ♦వినోద్ ఓడిపోతే... బీఆర్ఎస్ ను మూసేసి రాజకీయ సన్యాసం చేస్తావా?
- ♦నా వెనుక 80 శాతం హిందువులున్నారు....
- ♦బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కు బుద్ధి చెప్పండి
- ♦కేటీఆర్ నోటి నుండి జై శ్రీరాం మాటే రాదు
- ♦కరీంనగర్ వేదికగా మత చిచ్చు పెట్టేందుకు కేసీఆర్ చేస్తున్న కుట్ర ఇది
- ♦ఓట్ల కోసం సర్జికల్ స్ట్రయిక్స్ చేసిన సైనికులనే అవమానిస్తవా?
- ♦కేసీఆర్ లాంటి గలీజు లీడర్ ఇంకొకరు లేరు
- ♦కేసీఆర్ లాంటి ఎమోషనల్ బ్లాక్ మెయిలర్ ఈ ప్రపంచంలోనే లేరు
- ♦ఎమోషనల్ బ్లాక్ మెయిల్ తో 1400 మంది ప్రాణాలను బలిగొన్న రాక్షసుడివి నువ్వే
- ♦ప్రపంచంలోనే అతిపెద్ద అవినీతిపరుడివి కేసీఆరే
- ♦రూ.లక్ష కోట్ల అవినీతి బయటపడుతుందనే భయంతో కాళేశ్వరంపై డీపీఆర్ ఇవ్వకుండా జాతీయహోదా పేరుతో కేంద్రాన్ని బదనాం చేయాలనుకునే మోసగాడు కేసీఆరే
- ♦ఎందుకూ పనికిరాకుండా పోయిన కాళేశ్వరం ప్రాజెక్టును చిన్న సమస్యగా చిత్రీకరిస్తున్న దగుల్బాజీ కేసీఆర్
- ♦తెలంగాణకు కేంద్రం రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులిచ్చిన చరిత్ర మోదీదే
- ♦కేంద్రం ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- ♦చర్చకు సిద్ధమైతే... పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో ఆధారాలు నిరూపిస్తాం
- ♦కేసీఆర్ తో కుమ్మక్కైన కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు కాంగ్రెస్ యత్నం
- ♦ఇవన్నీ ప్రశ్నిస్తుంటే.. నన్ను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నన్ను ఓడించేందుకు వందల కోట్లు ఖర్చు పెడుతున్నయ్
- ♦ఓటుకు రూ.5 వేలు ఒకరు. రూ.2 వేల చొప్పున మరొకరు పంచుతున్నయ్
- ♦అయినా కరీంనగర్ ప్రజలంతా నావైపే ఉన్నారు..
- ♦సిరిసిల్ల నేతన్నల చావులకు కారణం మీరే కదా...
- ♦బతుకమ్మ బకాయిలివ్వకుండా అరిగోస పెడుతున్నది మీరే కదా?
- ♦విద్యుత్ బిల్లుల్లో, యార్న్ పై సబ్సిడీ ఇవ్వకుండా సాంచాలు మూతపడేలా చేసింది మీరే కదా?
- ♦రైతులు పంట నష్టపోతే పరిహారం కూడా ఇవ్వలేని మీరా మాట్లాడేది?
- ♦తెలంగాణకు కేంద్రం నుండి నిధులు తెచ్చే బాధ్యత మాది
- ♦కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది
- ♦కేటీఆర్ సభలో ప్రశ్నించిన హిందుత్వ వాదుల అరెస్ట్ ను ఖండిస్తున్నా
- ♦కేటీఆర్... నీకు సిగ్గుంటే నీ అసలు పేరు పెట్టుకో
- ♦నీకు దమ్ముంటే... నీ పేరులోని రాముడి పేరును తీసేసి మాట్లాడు...
- ♦కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై మరోసారి హాట్ కామెంట్స్ చేసిన బండి సంజయ్

**సిరిసిల్ల, (నేటిధాత్రి):**

సిరిసిల్ల పట్టణం లోని స్థానిక లహరి ఫంక్షన్ హాల్లో బిజెపి పోలింగ్ ఏజెంట్లతో బండి సంజయ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పై బీ అర్.ఏస్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వారు మాట్లాడుతూ. ముస్లింలంతా ఒక్కటై బండి సంజయ్ ను ఓడించాలంటూ మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ చేసిన తీవ్రస్థాయిలో స్పందించారు. 20 శాతం ఓట్ల కోసం 80 శాతం హిందువులను అవమానిస్తున్న కేసీఆర్ ను ఓడించి హిందువుల సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. "హిందూ సమాజమంతా తన వెనుకుందనీ,తాను ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని కరీంనగర్ లో వినోద్ కుమార్ ఓడిపోతే బీఆర్ఎస్ ను మూసేసి రాజకీయాల నుండి తప్పుకునేందుకు సిద్ధమా?"అంటూ కేసీఆర్ కు సవాల్ విసిరారు. దమ్ముంటే తన సవాల్ ను స్వీకరించాలని అన్నారు. తెలంగాణకు కేంద్రం పైసా ఇవ్వలేదంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. 'తెలంగాణకు రూ.10 లక్షల కోట్లదాకా నిధులిచ్చిన ఘనత మోదీ ప్రభుత్వానిది అని అన్నారు. ఈ అంశంపై చర్చకొస్తే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అన్ని వివరాలు వెల్లడించేందుకు సిద్ధం"అని పేర్కొన్నారు. కేసీఆర్ లాంటి ఎమోషనల్ బ్లాక్ మెయిలర్ ఈ ప్రపంచంలోనే మరొకరు లేరని చెప్పిన సంజయ్... ఎమోషనల్ బ్లాక్ మెయిల్ తో తెలంగాణ ఉద్యమంలో 1400 మంది బలి తీసుకున్న రాక్షసుడు కేసీఆర్ అంటూ ధ్వజమెత్తారు. కేసీఆర్ అరాచకాలతోపాటు 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తుంటే.. ఆ రెండు పార్టీలు కలిసి తనను ఓడించేందుకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటుకు రూ.5 వేల చొప్పున, రూ.2 వేల చొప్పున మరొకరు ఓటర్లకు పంచుతున్నారని ఆరోపించారు. హిందువులంతా... కేసీఆర్ వ్యాఖ్యలపై మీ సత్తా ఏందో చూపాలంటూ పిలుపునిచ్చారు. జవాన్ల త్యాగాలను కూడా కెసిఆర్ విస్మరిస్తున్నాడని, కెసిఆర్ ది ఏ దేశమో చెప్పలన్నారు. సిరిసిల్ల కలెక్టర్ చిన్న వాన తుంపర్లకే మునిగి పోతోంది. అవినీతికి అధిపతి కేసిఆర్ అని అన్నారు. కాళేశ్వరం డిపిఆర్ గురించి విజ్ఞప్తి చేస్తే ఇవ్వకుండా జాతీయ హోదా రాకుండా కేంద్రాన్ని బద్నాం చేసిన వ్యక్తి కేసిఆర్ అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నవ్వుల పాలు అయ్యేలా చేసిన వ్యక్తి కేసిఆర్ నే అని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ పైసలను కాంగ్రెస్ కరీంనగర్ లో పంచుతుందన్నారు. కేసిఆర్ మూర?త్వం, అరాచకం వల్ల తెలంగాణలో అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రసాద్ స్కీమ్ కింద వేములవాడ, కొండగట్టు అభివృధి చేస్తామని కేంద్రం తరపున లేఖ రాస్తే స్పందించని మూరు?డు కేసిఆర్. కేటీఆర్ ఏమో జై శ్రీరామ్ అనొద్దని అంటారు. తండ్రి ఏమో ముస్లింలు అంతా ఒక్కటి కావాలని అంటుండు. కరీంనగర్ అభివృద్ధి పై నేను మాట్లాడుతుంటే.. కేసిఆర్ మత విద్వేషాలు రెచ్చగొడుతున్నాడు. అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను ఓడించేందుకు ముస్లిం మత పెద్దలతో కేసిఆర్ కుమ్మక్కైనాడు. 80 శాతం ఉన్న హిందువుల గురించి కేసిఆర్ మాట్లాడటం లేదు. కేసీఆర్ కు సవాల్ చేస్తున్నా... కరీంనగర్ లో వినోద్ రావు గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా. వినోద్ కుమార్ ఓడిపోతే బీఆర్ఎస్ ను మూసేసి రాజకీయాల నుండి తప్పుకునేందుకు సిద్ధమా? కేటీఆర్ కు సిగ్గుంటే... ఆయన అసలు పేరు అజయ్ రావు అని పెట్టుకోవాలి. అద్దె పేరైన కేటీఆర్ లోని రాముడి పేరును తీసేసి మాట్లాడాలి... హిందువుల గురించి హేళన చేస్తున్న కేసిఆర్ కు బుద్ధి చెప్పాలి. హిందూ సమాజం సంఘటితం కావాల్సిన అవశ్యకత ఉందని విజ్ఞప్తి చేస్తున్నా. కేసిఆర్ వ్యాఖ్యలను వ్యతిరేకిస్తే బీజేపీని గెలిపించండి. బీఆర్ స్, కాంగ్రెస్ నేతల్లారా.. మీ పార్టీ నేతల వ్యాఖ్యలను ఒక్కసారి గమనించండి. నేను నా ధర్మం గురించి మాట్లాడితే మతతత్వ వాదిని.అదే వాళ్లు మాట్లాడితే సెక్యులర్ వాదులు. హిందువులు తుమ్మితే మీ పార్టీ గాల్లో కొట్టుకొని పోతోంది. భైంసా లో హనుమాన్ భక్తులు కేటీఆర్ కి వ్యతిరేకంగా నిరసన చేస్తే వాళ్లను జైల్లో వేసే ప్రయత్నం చేస్తున్నారు. పోలీసులను చనిపోయారని కేసిఆర్ హేళన చేయడం బాధాకరం. హిందువులను హేళన చేయడం కేసిఆర్ కి పరిపాటిగా మారింది. కేసిఆర్ హిందూ సమాజానికి పక్కా క్షమాపణ చెప్పి తీరాలి. ఫామ్ హౌస్ లో పిరికి పందలెక్క పడుకుంటే.. పోలీస్ వలయాన్ని ఛేదించి చార్మినార్ భాగ్యలక్ష్మి సాక్షిగా సవాల్ చేసిన వ్యక్తిని నేను. పార్టీల జెండాలను పక్కన పెట్టండి. హిందువులంతా ఏకం కావాలి. ఓటు బ్యాంకుగా మారాలి. బీజేపీ గొడుగు కిందకు రండి.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అధికారులు

# సిబ్బంది సిద్ధంగా ఉండాలి

**సిరిసిల్ల, (నేటి ధాత్రి):**





అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ,నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు కూడా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు నిర్వహించవలసిన విధివిధానాలు , శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై జిల్లా పరిధిలోని సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..జిల్లాలో స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది రానున్న రెండు రోజులు పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగాలని,శాంతి యుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో 1500 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రాలు , బ్యాలెట్ బాక్స్ లకు రక్షణ కల్పించా లని, ప్రతి రూట్ మొబైల్ అధికారి వద్ద ఏదైనా సంఘటనలు జరిగితే స్పందించే అధికారుల యెక్క మొబైల్ నెంబర్ లిస్ట్ దగ్గర ఉంచుకోవాలని,డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాల వరకు పోలింగ్ ముగిసిన తరువాత కౌంటింగ్ సెంటర్ వరకు ఈ.వి.ఎం లు తరలించే వరకు రూట్ మొబైల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ఆయా రూట్ లలో ఉన్న మొబైల్ పార్టీలు ఒకే చోట ఉండకుండా తమ రూట్ లలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలను అబ్జర్వ్ చేస్తు పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కువ మంది గుమికూడకుండ చూసుకోవాలని సూచించారు. పోలింగ్ డే కు ముందు రోజు 48 గంటలపాటు తమ తమ ఏరియాలలో గల వైన్ షాప్స్, లేట్ నైట్ దాబాలు క్లోజ్ చేయించాలని, ఇంటింటి ప్రచారాలు, క్యాంపెనింగ్ వెహికల్స్ తిరగకుండా చూసుకోవాలని అన్నారు. ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్స్, ఫ్లెక్సీలు, బ్యానర్లు, లేకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు తమ నియోజకవర్గం లో ఉండడానికి వీలు లేదని, అందుకుగాను తమ ఏరియాలో గల రెస్టారెంట్స్, లాడ్జీలను చెక్ చేయాలని సూచించారు.డైనమిక్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు చేపట్టాలన్నరు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్ర చారి మురళీకృష్ణ, సర్వర్,సి.ఐ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం పంపిన ఎమ్మెల్యే తూడి



**వనపర్తి నేటిదాత్రి:**

రాజనగరం 12వ వార్డు చెందిన మద్దెల చిన్ననారాయణ మృతి చెం దా రు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి స్పందించి 5000 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు పంపారు ఆర్థిక సహాయాన్ని 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో మాజీ అధ్యక్షుడు బోయ సత్యం నాగన్న పెండెం కురుమూర్తి ఆటో మాజీ అధ్యక్షులు కొత్త గోళ్ళ శ్రీనివాసులు, మాజీ మండల యూత్ అధ్యక్షులు బి రాజు, కరాటి రమేష్ దర్గా బోయ కురుమూర్తి, అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# భద్రాచల పట్టణ కేంద్రంలో బైక్ ర్యాలీ

**భద్రాచలం, నేటిధాత్రి:**



కాంగ్రెస్ పార్టీ జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించిన భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎన్.ఎస్.యు.ఐ,ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, ఎలక్ట్రీషన్ యూనియన్ నాయకులు ఈరోజు భద్రాచల పట్టణ కేంద్రంలో సిపిఎం, సి పి ఐ పార్టీలు బలపరుస్తున్న మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుకుంటూ 500 బైక్ లతో పట్టణంలోనీ ప్రతి కాలనీలో ర్యాలీని నిర్వహించడం జరిగింది. మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి నేత్రంతోల్లో జరుగుతున్నటువంటి ఈ బైక్ ర్యాలీని భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ జెండాను ఊపి ప్రారంభించడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీలో ఎన్.ఎస్.యు.ఐ, ఎస్సీ సెల్,ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, ఎలక్ట్రీషన్ యూనియన్ ల ఆధ్వర్యంలో యువత భారీ సంఖ్యలో పాల్గొని, బలరాం నాయక్ గెలుపు, భద్రాచలం అభివృద్ధికి మలుపు, చదువుకున్నావు యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అనే నినాదంతో భద్రాచలం పురవీధులలో నినాదాలు చేస్తూ, పట్టణంలోని ప్రతి ప్రాంతంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క బైక్ ర్యాలీలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ నున్నే రామకృష్ణ, తోటకూర రవిశంకర్, భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, సిపిఎం నాయకులు వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండశెట్టి కృష్ణమూర్తి,అరికెల తిరుపతిరావు ,రత్నం రమాకాంత్ ,తాళ్లపల్లి రమేష్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,బంబోతుల రాజీవ్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసముల రాము,తాండ్ర నరసింహారావు, నర్రా రాము,నాగేంద్ర, రాగం సుధాకర్,గండేపల్లి హనుమంతరావు,దుద్దుకూరు సాయిబాబా,యూత్ నాయకులు గాడీ విజయ్,ఆకుల వెంకటరమణ,భాను, మహిళా కాంగ్రెస్ నాయకులు రూపా దేవి తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపించండి

**గొల్లపల్లి, నేటిధాత్రి:**



ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ నీ భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రంగదాముని పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఇచ్చిన గ్యారంటీలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఉపాధి హామీ కూలీని 200 నుండి 400 లకు పెంచుతామని ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కేంద్రంలో 10 సంవత్సరాలుగా బిజెపి అధికారంలో ఉండి నిత్యవసర వస్తువులపై, ఎరువులపై అధిక ధరలు పెంచి సామాన్య ప్రజల మీద భారం మోపారు. అందుకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుంది అని అన్నారు. అలాగే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పేద మహిళలకు ఏటా లక్ష రూపాయలు యువతకు 30 లక్షల ఉద్యోగాలు కల్పించడం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ హయాంలో నే ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వచ్చాయని అన్నారు. ఆగస్టు 15 లోపల రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు అందుకే ఈరోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీని అత్యధిక మెజారిటీతో గెలిపించినట్లయితే మేమిద్దరం కలిసి ధర్మపురి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, రేవెల్ల సత్యనారాయణ గౌడ్, నేరెళ్ల మహేష్, అనిల్, శంకరయ్య, సత్తయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలోమహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు




**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండల కేంద్రంలోని సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో 891 వ మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫోరం అధ్యక్షులు చిగుళ్లపల్లి నర్సింలు అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూ, మహాత్మా బసవేశ్వరుడు సమాజంలో కుల వ్యవస్థను వర్ణ వర్ణ భేదాలను లింగ వ్య వక్షతను సమూలంగా వ్యతిరేకిచ్చిన అభ్యుదయ వది అని అన్నారు.ఆయన సిద్ధాంతాలను మహాత్మా గాంధీ ఆచరించారని, ఆయన ప్రవచనాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బి. విజయ్ కుమార్,సి. వెంకటేశ్వర అప్ప,కే. శివ స్వామి,జి. పండరినాథ్,సి. వెంకటయ్య,రాజలింగం అయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తలుపు నూరులో చిన్నారెడ్డి సమక్షంలో 50 మంది కాంగ్రెస్ లో చేరిక

**వనపర్తి, నేటిదాత్రి:**



రేవల్లి మండలం తలుపు నూ రు గ్రామం లో బీ ఆర్ ఏ స్ పార్టీకి చెందిన వారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి సమీక్షంలో చేరారు .చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ గోపాల్పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్ గణేష్ గౌడ్ మాజి జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ మాజీ ఎంపీపీ జానకి రామ్ రెడ్డి తలుపు నూరు ఎక్కి వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# 40 వ డివిజన్ 17-2బ్లాక్ లో ఇంటింటి ప్రచారం



**వరంగల్ తూర్పు ,నేటిధాత్రి:** నియోజకవర్గ బి.అర్.ఎస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ శ్రీ మారేపల్లి సుధీర్ కుమార్ గారి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలవాలని కరీమాబాద్ బొడ్రాయి దగ్గర కరపత్రాలు పూజ చేయించి 40 డివిజన్ కార్పొరేటర్ శ్రీ మరుపల్ల రవి గారి ఆదేశాను సారం మేర బి.ఆర్.యస్ పార్టీ నాయకులు 193 వ బ్లాక్ ఇంచార్జి సాదుల రంజిత్ ఆధ్వర్యంలో ప్రజలను కలుసుకొని గత బి.ఆర్.యస్ పార్టీ కె.సి.ఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఓటరు మహాశేయులకు వివరిస్తూ అప్పటి హామీలు నెరవేర్చిన బి.ఆర్.యస్ ప్రభుత్వం ఇప్పుడు 100 రోజులలో ఇచ్చిన గ్యారంటీలు హామీలు ఎందుకు ప్రజలకు కాంగ్రెస్



పాలనలో ఎందుకు అందడం లేదు ఇలాంటి మోసపురితిమైన హామిలతొ ప్రజలని మోసం చేసి గద్దెనెక్కి ప్రజలని మోసం చేసి వారిని ఎన్ని బాధలకు గురిచేస్తున్నారని వివరించారు ఇట్టి ప్రచార కార్యక్రమంలో మరుపల్ల గౌతమ్ ,193 బూత్ ఇంచార్జి సాదుల రంజిత్,బొల్లం యాకయ్య, గొనె మధు, కానబోయిన సరోజన,కొదాటి రజిత,మాటేటి రమాదేవి,కొలిపాక సరిత స్వర్గం రజిత,బొల్లం ,గుర్రపు సాంబరాజు మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# వరదలకు బ్రెజిల్ అతలాకుతలం 107 మంది మృతి

## సాయం చేసేందుకు ముందుకొచ్చిన ఎలాన్ మస్క్








**దేస్క్, నేటిధాత్రి:** గత కొన్ని రోజులుగా బ్రెజిల్‌ను భారీ వర్షాలు, వరదలు ముంచెత్తుతున్నాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. చాలా ప్రాంతాలు పూర్తిగా నీట మునగడంతో ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఈ వరదలకు అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. స్థానిక మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం.. వరదల ధాటికి ఆ దేశ వ్యాప్తంగా మరణించిన వారి సంఖ్య 107కు చేరింది. సుమారు 136 మంది గల్లంతయ్యారు. వందల సంఖ్యలో ప్రజలు గాయాలపాలయ్యారు. సుమారుగా 165,000 మందికిపైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. వరదల్లో చిక్కుకున్న వారిని పడవలు, హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ వరదలకు రియో గ్రాండ్ డొ సుల్ రాష్ట్రంలో తీవ్రం నష్టం వాటిల్లింది. కుండపోత వర్షాల కారణంగా ఈ ప్రాంతంలో 80 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా వరదలు సంభవించాయి. అక్కడ వరదలకు మౌలిక సదుపాయాలు, వంతెనలను పూర్తిగా ధ్వంసమయ్యాయి. చాలా ప్రాంతాల్లో తాగునీరు, విద్యుత్, సమాచార వ్యవస్థలు స్తంభించిపోయాయి. ఈ నష్టాన్ని పూడ్చేందుకు 19 బిలియన్ రియాస్ (%వి%3.68 బిలియన్లు) అవసరమవుతుందని గవర్నర్ ఎడ్వర్డో లైట్ తెలిపారు. మరోవైపు రానున్న రోజుల్లో మరింతగా వర్షాలు కురిసే అవకాశం ఉందని స్థానిక వాతావరణ కేంద్రం తెలిపింది. నీటి మట్టాలు మరింత పెరిగి నగరాలను వరదలు ముంచెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించింది. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు వరదల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న రియో గ్రాండ్ డొ సుల్ రాష్ట్రానికి బిలియనీర్ ఎలాన్ మస్క్ తన వంతు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. అత్యవసర ప్రతిస్పందనదారులకు 1000 శాటిలైట్ టర్మినల్స్‌ను (ఇంటర్నెట్ సౌకర్యం) కల్పిస్తున్నట్లు ప్రకటించారు. బ్రెజిల్ ప్రజలకు ఈ సాయం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశిస్తున్నట్లు మస్క్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# మద్యం మత్తులో ముగ్గురు యువతులు హల్‌చల్



**దేస్క్, నేటిధాత్రి:** మద్యం మత్తులో ముగ్గురు యువతులు వీరంగం సృష్టించారు. మహారాష్ట్ర ముంబై సమీపంలోని విరార్ ప్రాంతంలో అర్ధరాత్రి హల్‌చల్ చేశారు. వికృతచేష్టలతో స్థానికులను ఇబ్బందులకు గురిచేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయగా.. మహిళల్లో ఒకరు ఏకంగా ఇన్‌స్పెక్టర్ కాలర్ పట్టుకుని గొడవకు దిగింది. పోలీసులను దుర్భాషలాడుతూ, అసభ్యకరంగా ప్రవర్తించారు. ఓ యువతి మహిళా కానిస్టేబుల్ చేతిని కొరికి గాయపరిచింది. దీంతో అక్కడ గందరగోళ పరిస్థితి తలెత్తింది. పోలీసులు అతి కష్టం మీద ఆ ముగ్గురిని నియంత్రించి అదుపులోకి తీసుకున్నారు. వారిపై ఐపీసీ సెక్షన్ 353, 323, 325, 504, 506 కింద కేసు నమోదు చేశారు. అనంతరం వారిని కోర్టు ముందు హాజరుపరిచారు. ఘటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# రూ.666 కోట్ల విలువైన బంగారం తరలిస్తున్న వాహనానికి ప్రమాదం



**చెన్నై, నేటిధాత్రి:** సుమారు రూ.666 కోట్ల విలువైన బంగారం తరలిస్తున్న వాహనం ప్రమాదానికి గురైంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు స్థానికులను చెదరగొట్టారు. ఆ వాహనం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. భారీ భద్రత మధ్య బంగారు ఆభరణాలను మరో వాహనం ద్వారా గమ్యస్థానానికి చేర్చారు. తమిళనాడులోని ఈరోడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీకి చెందిన వాహనంలో సుమారు రూ.666 కోట్ల విలువైన 810 కిలోల బంగారు ఆభరణాలున్నాయి. కోయంబత్తూరు నుంచి సేలంలోని జ్యుయలరీ షాపులకు వాటిని బుధవారం తరలిస్తుండగా ఈరోడ్ సమీపంలో బంగారం తీసుకెళ్తున్న వాహనం అద్దాలపై మరో వాహనానికి చెందిన టార్పాలిన్ పడింది. దీంతో బంగారు ఆభరణాలు తరలిస్తున్న వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో అది ప్రమాదానికి గురైంది. డ్రైవర్ శశికుమార్, సెక్యూరిటీ గార్డు పాల్‌రాజ్ తీవ్రంగా గాయపడ్డారు. కాగా, ఈ విషయం తెలుస్తున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరారు. ప్రమాదానికి గురైన బంగారం వాహనం వద్ద గుమిగూడిన స్థానికులను చెదరగొట్టారు. గాయపడిన డ్రైవర్, సెక్యూరిటీ గార్డును ఆసుపత్రికి తరలించారు. మరోవైపు ఆ వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు చేర్చారు. గట్టి భద్రత మధ్య అందులో ఉన్న బంగారు ఆభరణాల ప్యాక్‌లను మరో వాహనంలోకి చేర్చారు. అక్కడి నుంచి గమ్యస్థానానికి వాటిని పంపారు. కాగా, రూ.666 కోట్ల విలువైన 810 కిలోల బంగారు ఆభరణాలు తరలిస్తున్న వాహనం ప్రమాదానికి గురైన విషయం స్థానికంగా కలకలం రేపింది.

# భారత ఎన్నికల్లో జోక్యం

## రష్యా ఆరోపణలను ఖండించిన అమెరికా






**వాషింగ్టన్, నేటిధాత్రి:** భారత్ జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో అమెరికా జోక్యం చేసుకుంటుందన్న రష్యా ఆరోపణలను అగ్రరాజ్యం కొట్టిపారేసింది. తమంటతాముగా ఏ దేశ ఎన్నికల వ్యవహారాల్లో కలుగజేసుకునేది లేదని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మ్యాథ్యూ మిల్లర్ అన్నారు. వాస్తవానికి తాము భారత్‌తోపాటు ప్రపంచంలో ఏ ఎన్నికల విషయంలో తాము కల్పించుకోబోమని తెలిపారు. అది భాతరదేశ ప్రజలు తీసుకోవాల్సిన నిర్ణయమని స్పష్టం చేశారు. భారత్‌లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో జోక్యం చేసుకోవడం ద్వారా ఎన్నికల ప్రక్రియను క్లిష్టతరం చేయాలని అమెరికా ప్రయత్నిస్తున్నదంటూ రష్యా సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఖలిస్థానీ వేర్పాటువాది గురుపత్వంత్‌సింగ్ పన్నున్ హత్యకు తమ దేశంలో కుట్ర జరిగిందని, దాని వెనక భారత పౌరుల హస్తం ఉందని ఆరోపించిన అమెరికా అందుకు సంబంధించి 'నమ్మదగిన సాక్ష్యాల'ను చూపలేదని రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా గురువారం అన్నారు. భారత్‌లోని మతస్వేచ్ఛను ప్రస్తావిస్తూ భారతదేశ జాతీయ మనస్తత్వం, చరిత్రపై అమెరికాకు ఏ కోశానా అవగాహన లేదని విమర్శించారు. మతస్వేచ్ఛపై నిత్యం నిరాధార ఆరోపణలు చేస్తూనే ఉన్నదని, ఇది భారత్‌ను అగౌరపరచడమేనని మండిపడ్డారు. భారత అంతర్గత రాజకీయ పరిస్థితులను అస్థిరపరచడం, సార్వత్రిక ఎన్నికలను క్లిష్టతరం చేయడమే అమెరికా ఆరోపణల ముఖ్య ఉద్దేశమని ఆమె ఆరోపించారు.

# ఆఫ్టర్ 9 పబ్బును సీజ్ చేసిన ఎక్సైజ్ అధికారులు

**హైదరాబాద్, నేటిదాత్రి:** నగరంలో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. లైసెన్స్ లేని పబ్బులు, రెస్టారెంట్లు, బార్లను సీజ్ చేస్తున్నారు. తాజాగా బంజారాహిల్స్‌లోని ఆఫ్టర్ 9 పబ్‌ను అమీర్‌పేట ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. ఇటీవల ఆఫ్టర్ 9 పబ్‌లో అశ్లీల నృత్యాలతో పలువురు యువతులు పట్టుబడిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఎక్సైజ్ శాఖ అధికారులు 160 మందికి నోటీసులు ఇచ్చారు. అనుమతులు లేకుండా పబ్‌లు, రెస్టాంరెట్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని ఆఫ్టర్ 9 పబ్బును ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు.




# మెట్రో రైలులో బాలుడిపై లైంగిక దాడి వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** మెట్రో రైలులో బాలుడితో ఒక వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఒక స్టేషన్‌లో ఆ బాలుడిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. తాను ఎదుర్కొన్న చేదు అనుభవాన్ని ఆ బాలుడు ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. స్పందించిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి చివరకు నిందితుడ్ని అరెస్ట్ చేశారు. (%మీఖఅ ఎవష్ట్రుజవం ఖఅఘ్‌బతీఖ్రీశ్రీఎ షఙ్ష్ర దీశీఎ%) దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఈ నెల 3న శుక్రవారం రాత్రి 16 ఏళ్ల బాలుడు ఒంటరిగా ఢిల్లీ మెట్రో రైలులో ప్రయాణించాడు. ఆ బాలుడి పక్కన కూర్చొన్న 28 ఏళ్ల వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాలుడి ప్రైవేట్ భాగాలు తాకాడు. మెట్రో రైలు మారే రాజీవ్ చౌక్ మెట్రో స్టేషన్‌లో ఆ బాలుడ్ని లైంగికంగా వేధించాడు. కాగా, బాధిత బాలుడు అనంతరం ఈ విషయాన్ని ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. ఇది పోలీస్ దృష్టికి వెళ్లడంతో నిందితుడ్ని గుర్తించేందుకు పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. రాజీవ్ చౌక్ నుంచి జహంగీర్‌పురి వరకు 15 మెట్రో స్టేషన్లలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. నిందితుడు జహంగీర్‌పురి స్టేషన్‌లో దిగినట్లు గుర్తించారు. స్థానికులను ఆరా తీసిన తర్వాత 28 ఏళ్ల జితేందర్ గౌతమ్‌ను వాయువ్య ఢిల్లీలోని అంబేద్కర్ కాలనీలో గురువారం అరెస్ట్ చేశారు. మరోవైపు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన నిందితుడు రోజు వారీ వేతనం కింద ఒక సంస్థలో పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అతడికి గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదని చెప్పారు. బాలుడిపై లైంగిక దాడికి సంబంధించి పోక్సో చట్టంతోపాటు ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ఆర్ కృష్ణయ్యా పై దాడిని ఖండిస్తున్నాం

**వరంగల్,నేటిధాత్రి:** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి పవన్ అన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ శ్రీకాకుళం లో ఎన్నికల ప్రచారం నేపథ్యంలో పర్యటిస్తున్న ఆర్ కృష్ణయ్యా పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి రాజ్య సభ సభ్యుడి కే రక్షణ లేకుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఆర్ కృష్ణయ్యా పైనే కాదు బీసీ వర్గాల పై దాడి జరిగినట్టు. ఆర్ కృష్ణయ్య కు మరింత భద్రత పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి దాడులు చేయడం మానుకోక పోతే రాబోయే రోజుల్లో దాడికి ప్రతి దాడులు ఉంటాయి అని హెచ్చరించారు.



# మరో ఐదుగురు నావికులను విడిచిపెట్టిన ఇరాన్




**టెహ్రాన్, నేటిధాత్రి:** భారత్‌కు భారీ దౌత్యవిజయం లభించింది. హార్మూజ్ జలసంధి సమీపంలో ఇరాన్ స్వాధీనం చేసుకున్న వాణిజ్య నౌక నుంచి ఐదుగురు భారతీయులు విడుదలయ్యారు. గత నెల 13న ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతల వేళ.. ఆ దేశానికి చెందిన కుబేరుడు ఇయాల్ ఒఫర్ 'జోడియాక్' సంస్థకు చెందిన ఎంఎస్‌సీ ఏరిస్ వాణిజ్య నౌకను హార్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ కమాండోలు స్వాధీనం చేసుకున్నారు. దానిని ఇరాన్ ప్రాదేశిక జలాల్లోకి తరలించారు. అయితే అందులో ఉన్న మొత్తం 25 మంది సిబ్బందిలో 17 మంది భారతీయులు ఉన్నారు. వారిని విడిపించేందుకు భారత విదేశాంగ శాఖ చేసిన ప్రయత్నాలు ఫలించాయి. తాజాగా 17 మందిలో ఐదుగురిని ఇరాన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ఎంఎస్‌సి ఏరీస్‌లో ఉన్న ఐదుగురు భారతీయ నావికులు విడుదలయ్యారని ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా వెల్లడించింది. వారు ఈరోజు సాయంత్రం ఇరాన్ నుంచి బయలుదేరారని పేర్కొన్నది. బందర్ అబ్బాస్‌లోని ఎంబసీ, ఇండియన్ కాన్సులేట్‌తో ఇరాన్ అధికారులు సన్నిహితంగా సమన్వయం చేసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపింది. కాగా, గత నెల 18న టెస్సా జోసెఫ్ (%బవంయి జీశీంవజూష్ట్ర%) అనే నావికుడు విడుదలైన విషయం తెలిసిందే. ఇప్పటికే అతడు కేరళలోని త్రిస్సూరుకు క్షేమంగా చేరుకున్నాడు. అతనికి కొచ్చి విమానాశ్రయంలో అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

# 8 మంది పేషెంట్లను వేధించిన న్యూయార్క్ డాక్టర్‌కు శిక్ష

**న్యూయార్క్, నేటిధాత్రి:** అమెరికాలోని న్యూయార్క్‌కు చెందిన డాక్టర్ 8 మంది రోగులను లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దాంట్లో మైనర్లు కూడా ఉన్నారు. చికిత్స పేరుతో అతను అఘాయిత్యాలకు పాల్పడ్డాడు. డారిస్ పాడుచ్ అనే యూరాలజీ డాక్టర్లు ఈ అకృత్యాన్ని చేశాడు. వంధత్వ చికిత్సలో ప్రసిద్ధుడు అయిన ఆ డాక్టర్.. పేషెంట్లతో ఎగ్జామ్ రూమ్‌లో వంటరిగా గడిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితులను మాస్ట్రుబేట్ చేయమని చెప్పేవాడని, సెక్స్ టాయ్స్‌తో అనవసర పరీక్షలు చేయించేవాడని ఆరోపణలు ఉన్నాయి. 8 మంది పేషెంట్లను వేధించిన కేసుల్లో మొత్తం 13 నేరాభియోగాలు నమోదు అయ్యాయి. అన్నింటిల్లో అతనూ దోషిగా తేలినట్లు మన్‌హటన్ అటార్నీ ఆఫీసు పేర్కొన్నది.








# వెంకట్రామ్ రెడ్డి

# విజయం ఖాయం

## మెదక్ లో కారు జోరు







చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- వెంకట్రామ్ రెడ్డి వైపే మొగ్గు.
- చేతులెత్తేసిన కాంగ్రెస్, బీజేపీ.
- మెదక్ ఉమ్మడి జిల్లాతో సుదీర్ఘ అనుబంధం.
- ఉన్నతాధికారిగా ప్రజలతో మంచి సంబంధాలు.
- మంచి అధికారిగా గుర్తింపు.
- ప్రజలతో మమేకమయ్యే మనస్తత్వం.
- ఎప్పుడూ ప్రజల్లో వుండే వ్యక్తిత్వం.
- పేదలకు మేలు చేయాలనే సంకల్పం.
- అంకిత భావంతో చేసిన కృషికి మెదక్ సస్యశ్యామలం
- మెతుకు సీమకు నీటి సిరులు తేవడంలో అహర్నిశలు శ్రమ.
- కాంగ్రెస్‌కు మెదక్ పార్లమెంటు పరిధిలో బలం లేదు.
- బిజేపికి అంత సీన్ లేదు?
- బలమైన క్యాడర్ బిఆర్ఎస్ సొంతం.
- ముఖ్యమంత్రి "కేసిఆర్" సొంత జిల్లా...
- "బిఆర్ఎస్"కు ఎదురులేని "ఖిల్లా".

హైదరాబాద్,నేటిధాత్రి: ఎన్నికల ప్రచారం ముగిసే సమయం వచ్చింది. పోలింగ్ దగ్గరపడింది. ప్రజల నాడి అందుతోంది. మెదక్ పార్లమెంటుకు పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్ధి వెంకట్రామ్‌రెడ్డి విజయం ఖాయంగా కనిపిస్తోంది. మెదక్ పార్లమెంటు పరిధిలో ఎవరిని కదిలించినా వెంకట్రామ్‌రెడ్డినే గెలిపిస్తామంటున్నారు. ఎందుకంటే ఆయన ఉన్నతాధికారిగా ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎంతో సుపరిచితుడు. డ్వామాలో పనిచేశారు. ఆర్డీవోగా పనిచేశారు. కలెక్టర్‌గా కూడా ఆయన సిద్దిపేటలో పనిచేశారు. ఉద్యోగ జీవితం తొలి నాళ్లలో ఉమ్మడి రాష్ట్రంలో తక్కువ సమయం ఆంధ్రాలో పనిచేశారు. కాని ఉద్యోగ జీవితమంతా ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ఎక్కువగా పనిచేయడం వల్ల ఆ జిల్లాతో వెంకట్రామ్‌రెడ్డికి ఎంతో అనుబంధంవుంది. మెదక్ జిల్లా పరిస్ధితులు ఆయనకు పూర్తిగా తెలుసు. మెదక్ జిల్లాలలో ఊరూరు తెలుసు. ఏఏ ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి అవసరాలు వుంటాయో కూడా..అలా ప్రజా సమస్యల మీద పూర్తి స్ధాయి పట్టున్న వెంకట్రామ్‌రెడ్డిని దాదాపు జిల్లా ప్రజలందరూ గుర్తుపడతారు. ఆర్డీవోగా, కలెక్టర్‌గా ఆయన ప్రజలతో చాలా దగ్గరగా పని చేశారు. ముఖ్యంగా తెలంగాణ వచ్చిన తర్వాత గత ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథతోపాటు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ఆయన ప్రజలతో మమేకమై పనిచేశారు. మెదక్ జిల్లా అంటేనే కరువు జిల్లా. ఆ కరువు జిల్లాలలో ఎక్కడెక్కడ విపరతీవ్రైన కరువు పరిస్ధితులు తలెత్తుతుంటాయో కూడా ఆయనకు బాగా తెలుసు. దాంతో ఆయన మిషన్ కాకతీయ పనులు చేపట్టిన విధానం అందరి చేత మన్ననలు పొందేలా చేసింది. ముందు విపరీతమైన వర్షాబావ పరిస్ధితులు, కరువు తాండవమాడే ప్రాంతాలను, గ్రామాలను ఎంపిక చేసి, వాటికి తొలి ప్రాదాన్యమిస్తూ ముందుకు సాగారు. దాంతో ఆయనకు ప్రభుత్వం నుంచి మంచి గుర్తింపు లభించింది. అలా మిషన్ భగీరథ పనులను సకాలంలో పూర్తి కావడంలో వెంకట్రామ్‌రెడ్డి పాత్ర ఎంతో గొప్పది. ఇక సాగు నీటి ప్రాజెక్టుల నిర్మానం ఆయన ఉద్యోగ జీవితంలో గొప్ప మైలు రాయి. అయితే ప్రాజెక్టుల నిర్మాణం అన్నది కత్తి మీద సాము లాంటిది. అదికారులు కూడా అనేక ఇబ్బందులు పడాల్సివస్తుంది. అయినా వాటిని సకాలంలో పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చడం అన్నది ఎంతో అంత సమాన్యమైన విషయం కాదు. ఇక పల్లె ప్రగతి వంటి కార్యక్రమాలను ఆయన అమలు చేసిన వి ధానం మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌కు మరింత దగ్గర చేసింది. అధికారిగా వెంకట్రామ్‌రెడ్డి సాదించిన విజయాలు కేసిఆర్ చేత అనేక ప్రశంసలు అందుకునేలా చేసింది. వెంకట్రామ్‌రెడ్డి లాంటి వారు ఉద్యోగిగానే ప్రజల గురించి అంతగా ఆలోచిస్తే, ప్రజా ప్రతినిధిగా వుంటే జనానికి మరింత మేలు చేస్తారని రాజకీయాల్లోకి తీసుకున్నారు. ఎమ్మెల్సీని చేశారు. ఇప్పుడు మెదక్ పార్లమెంటును పోటీ చేయిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వెంకట్రామ్‌రెడ్డికి వున్న పేరు, బిఆర్ఎస్ పార్టీపై ప్రజల్లోవున్న క్రేజు రెండూ కలిస్తే కారుకు తిరుగులేదని చెప్పడంలో సందేహం లేదు.

### మెదక్ జిల్లాలలో బిఆర్ఎస్ బలమైన పార్టీ.

ముఖ్యంగా కేసిఆర్ స్వంత జిల్లా. ఉమ్మడి జిల్లాలోపాటు, కొత్తగా ఏర్పాటైన జిల్లాలు కూడా బిఆర్ఎస్ కంచుకోటలు. అసలు మెదక్ జిల్లా రాజకీయాలే తెలంగాణ ఉద్యమానికి పుట్టిల్లు లాంటివి. ఒకప్పుడు కేసిఆర్ గురువైన మదన్‌మోహన్ సిద్దిపేట నుంచి తెలంగాణ ఉద్యమ శంఖారావం పూరించాడు. తర్వాత కేసిఆర్ ఆ ఉద్యమానికి ఊపిరి పోశాడు. తెలంగాణ పోరుకు ఆయువు పంచాడు. తెలంగాణ వచ్చేదాకా తెగించి కొట్లాడాడు. అలాంటి జిల్లాలో ఇతర పార్టీలకు చోటు లేదు. కాంగ్రెస్, బిజేపిలకు చెప్పుకోదగ్గ క్యాడర్ లేదు. గుర్తింపు పొందిన నాయకులు కూడా లేరు. బిఆర్ఎస్ నాయకులకు ఎదురు నిలబడేంత ప్రజల ఆదరణ వున్న వారు అసలే లేరు. అందుకే తెలంగాణ ఉద్యమ కాలం నుంచి కూడా బిఆర్ఎస్‌కు గట్టి పునాదులున్నాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో యువకులుగా వున్న వాళ్లంతా ఇప్పుడు బలమైన నాయకులుగా వున్నారు. వారంతా ప్రజల్లో గుర్తింపు పొందారు. తెలంగాణ ఉద్యమ కారులుగా గౌరవాన్ని పొందుతున్నారు. ఇప్పటికే అనేక సార్లు వివిధ స్ధాయిల్లో ప్రజా ప్రతినిధులైన వారు వున్నారు. కాని కాంగ్రెస్, బిజేపిలలో అలాంటి నాయకత్వం లేదు. గ్రామీణ ప్రాంతాలలో కూడా బిఆర్ఎస్ బలంగా వుంది. ప్రజల్లో కేసిఆర్ నాయకత్వం మీద అచెంచలమైన విశ్వాసం వుంది. మెదక్ పార్లమెంటు పరిదిలో వున్న గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, నర్సాపూర్, పటాంచెరు, సంగారెడ్డి, నారాయణ్ ఖేడ్‌లలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే వున్నారు. గజ్వేల్ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గం. అక్కడ కాంగ్రెస్ ఓటు ఆశించడం భంగపాటునే మిగుల్చుతుంది. సిద్దిపేట సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఆ నియోజకవర్గం మొత్తం వన్ సైడే వుంటుంది. దుబ్బాక కూడా అదే పరిస్ధితిలోవుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభాకర్‌రెడ్డి బంపర్ మెజార్టీతో గెలిచారు. పటాన్ చెరులోనూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే బలంగా వున్నారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డిని ఓడించిన ఊపుతో వున్నారు. నర్సాపూర్ సునీత లక్ష్మారెడ్డి నాయకత్వం ఎంతో బలంగా వుంది. ఇన్ని నియోకవర్గాలలో బిఆర్ఎస్ బలం ముందు కాంగ్రెస్,బిజేపిలకు ముచ్చెమటలే మిగులుతాయి.

### మెదక్ లో బీఆర్ఎస్ ప్రచారం దూసుకుపోతోంది.

వెంకట్రామ్‌రెడ్డికి ప్రజల ఆదరణ మరింత పెరుగతోంది. ఎందుకంటే తెలంగాణ వచ్చిన తర్వాత మెదక్ జిల్లా రూపు రేఖలే మారాయి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి. కొన్ని ప్రభుత్వ పథకాలకు తొలి గడప అయ్యింది. మల్లన్న సాగర్ లాంటి ప్రాజెక్టులు ఉమ్మడి రాష్ట్రం వుంటే వచ్చేవి కాదు. తెలంగాణ వచ్చిన తర్వాత మరో పార్టీ అదికారంలోకి వచ్చినా ఆలోచించడానికి కూడా తావుండేది కాదు. ఎందుకంటే తెలంగాణ సాధన, వచ్చిన తెలంగాణ భవిష్యత్తు గురించి ముందు నుంచే ప్రణాళికలు వేసిన కేసిఆర్ వల్ల మెదక్ జిల్లా బంగారు తునక అయ్యింది. ముఖ్యంగా ఒకప్పుడు మెదక్ జిల్లా మెతకు కోసం ఏడ్చింది. ఇప్పుడు అన్న పూర్ణగా మారింది. అదంతా కేసిఆర్ వల్లనే సాధ్యమైంది. గత శాసన సభ ఎన్నికల్లో అందుకే ప్రజలంతా బిఆర్ఎస్‌ను గెలిపించారు. గత ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు అందిన మొదటి ఉమ్మడి జిల్లా కూడా మెదకే కావడం గమనార్హం. పల్లె ప్రగతి వంటి అనేక కార్యక్రమాలకు శ్రీకారం కూడా మెదక్ నుంచే మొదలైంది. ఒకప్పుడు కరువు కోరల్లో చిక్కుకొని వున్న మెదక్‌లో సాగు విస్తీర్ణం విపరీతంగా పెరిగింది. రైతులకు రైతు బంధు అందింది. మంచి నీటి కోసం గోసపడిన జిల్లాలో ఇప్పుడు చెరువుల్లో కాలాలతో సంబంధం లేకుండా నిండి వున్నాయి. రిజర్వాయర్లన్నీ నీటితో కళకళలాడాయి. ఆసరా పించన్లు, కళ్యాణ లక్ష్మి వంటి అనేక పథకాలు అందాయి. అయితే గత ఐదు నెలల క్రితం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే ఎంతో కళకళలాడిన మెదక్ జిల్లా మళ్లీ కరువు కోరల్లో చిక్కుకున్నది. మంజీర ఎండిపోతోంది. మల్లన్న సాగర్‌కు నీటి విడుదలలేదు. భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఒకప్పుడు వున్న నీటి కట కట మళ్లీ వచ్చింది. కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చిందనేది ప్రజలకు అర్ధమైంది. కేసిఆర్‌ను కాదనుకున్నందుకు తెలంగాణ ఇప్పుడు బాధపడుతుంది. అందుకే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలిస్తే తప్ప, ప్రజల కోసం మాట్లాడేవారు వుండరన్న భావన సర్వత్రా వ్యక్తమైంది. ఇదిలా వుంటే కేసిఆర్ ప్రజల్లోకి రాక ముందు ఒక లెక్క. ఇప్పుడు ఒక లెక్క అన్నట్లు రాజకీయాలు సాగుతున్నాయి. ఒక్కసారి కేసిఆర్ బస్సు యాత్ర మొదలు పెట్టిన తర్వాత కాంగ్రెస్, బిజేపి గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయి. కేసిఆర్ ఎక్కడికి వెళ్లినా జనం తండోపతండాలుగా తరలి వస్తున్నారు. కేసిఆర్‌ను చూసేందుకు చెట్టు, పుట్ట అన్న తేడా లేకుండా, హోర్డింగులను పట్టుకొని వేళాడుతూ చూస్తున్నారు. చుట్టుపక్కల వున్న బిల్డింగులు నిండిపోతున్నారు. అలా కేసిఆర్ ప్రజల మధ్యకు రాగానే పల్లెలనుంచి, పట్టణాల నుంచి ప్రజలు ఇసుకేస్తే రాలనంత జనం వస్తున్నారు. మరోసారి బిఆర్ఎస్ ప్రభంజనం ఎలా వుంటుందో ప్రజలే చూపిస్తున్నారు. అందుకే మెదక్ లో వెంకట్రామ్ రెడ్డి విజయం ఖాయమని అందరూ అంటున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999